VISALAANDHRA VIJAYAWADA PHONE No. 376

4 పేజీలు 7 నయాపైసలు రిజిష్టరు నెం. A 203

విశాలాంధ్ర

సంపుటి 11 | విజయవాడ * 12 మార్చి 1962 * సోమవారం | సంచిక 334

అంతా పిని మానటులే
పెక్కు సెంటర్లలో దిగ్విజయంగా ప్రేక్షకుల ప్రశంసలందుకున్న నాటకరాజం
రేలా & మురళీ ఆర్ట్స్ (రిజిస్టరు) మద్రాస్-24
శ్రీకాళహస్తిమహాత్మ్యం
పద్మనాభం, వల్లం నరసింహారావు, పెరుమాళ్లు, కోళ్ళ సత్యం, ప్రమీల, ఇందిర, వగైరా, వగైరా
ఈ నెల 25, 26 లలో హైదరాబాదులో ప్రదర్శనలు
ఏప్రియల్ నెం 6 నుండి 16 వరకు ప్రదర్శనలకొరకు మీసెంటర్లకై త్వరపడండి
వివరాలకు స్వామి C/o హైహింద్ ప్రెస్, విజయవాడ-2

గవర్నరుకు శ్రీ సంజీవరెడ్డి మంత్రివర్గ జాబితా సమర్పణ

కానున్న ముఖ్యమంత్రికి హైద్రాబాద్ విమానాశ్రయంలో పలువురి స్వాగతం

పశ్చిమ బెంగాల్లో కొత్త మంత్రివర్గం

16 గురితో ప్రమాణ స్వీకారం

కలకత్తా, మార్చి 11

డాక్టర్ బి. సి. రాయ్ అధ్యక్షతన నేడు 16 గురితో కూడిన పశ్చిమ బెంగాల్ మంత్రివర్గం ప్రమాణం స్వీకరించింది.

ఈ మంత్రి వర్గంలో ఈ క్రింది వారున్నారు.

శ్రీయుతులు పి. సి. సేన్, కె. పి. ముఖర్జీ, ఎ. కె. ముఖర్జీ, కె. యన్. దాస్‌గుప్త, ఐ. డి. జలాన్, తరుణ కాంతి ఘోష్, హరేంద్రకుమార్ రాయ్ చౌదరి (వీరంతా పాత మంత్రివర్గంలోనే కొనసాగిన మంత్రులు) కె. యన్. కోలే, శ్యామ దాస్ భట్టాచార్జీ, శ్రీమతి పుష్పాబాయి ముఖర్జీ, (వీరు కూడా పాతమంత్రివర్గంలో స్టేట్ మంత్రులు) కుమారి అభా మైత్రి, శైలకుమార్ ముఖర్జీ (మాజీ స్పీకర్), డాక్టర్ కె. ఆర్. ధారీ, బిజయ సింగ్ నాహార్, ఫజ్లుర్ రహమాన్ (వీరంతా కొత్తవారు.)

స్టేట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులుకూడా తర్వాత నియమింపబడతారు

పశ్చిమ బెంగాల్ గవర్నర్ శ్రీమతి పద్మజా నాయుడు మంత్రి వర్గంచే ప్రమాణ స్వీకారం చేయించారు ప్రముఖ అతిథుల సమక్షంలో రాజ భవనంలో ఈ మంత్రి పదవీ స్వీకారోత్సవం జరిగింది

ఇది వరకటి మంత్రి వర్గంలో 14 గురు మంత్రులే ఉండేవారు. పాత మంత్రివర్గంలో ఇద్దరు చనిపోయారు. సిద్ధాంత కేంద్రరే రాజీనామా ఇచ్చారు కార్మిక మంత్రి అబుస్ సత్తార్, వాణిజ్య మంత్రి భూపతిమజుందార్, ఎన్నికల్లో ఓడిపోయారు పోయిన మంత్రివర్గంలో ఎక్సైజు మంత్రిగా ఉన్న యస్. పి. బర్మన్ ఈ మంత్రివర్గంలో లేరు

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ సమస్య

న్యూఢిల్లీ, మార్చి 10

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బి. గుప్త నేడు ప్రధాని నెహ్రూను, శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రిని కలుసుకుని నూతన మంత్రి వర్గంలో ఎవరెవరుండాలనే విషయమై చర్చించారు.

ఆతర్వాత శ్రీ గుప్త, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ అజిత్ ప్రసాద్ జైన్‌తోను (ఈయన ఎన్నికలలో ఓడిపోయారు) సంపూర్ణానంద మంత్రివర్గంలో హోంమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠీతోను ఇదే సమస్య చర్చించారు.

శ్రీ గుప్త నేటి సాయంత్రం ఆగ్రా నూర్ వెళ్ళారు ఈ సందర్భంలో పత్రికా విలేకరులు కలుసుకొనగా ఆయన ఏ విషయమూ చెప్పడానికి నిరాకరించారు. కాంగ్రెసు అధ్యక్షవర్గం కోరినట్లు మంత్రివర్గాన్ని విస్తరించే ప్రయత్నం చేయాలని శ్రీ గుప్త ప్రయత్నించుతున్నారు మంత్రుల తుది జాబితా తయారుచేసే ముందు తన సహచరులతో లక్నోలో ఆయన సంప్రతించుతారని తెలుస్తోంది.

అస్సాం శాసన సభ

మార్చి 23 న సమావేశం కావాలని గవర్నర్ ఉత్తరువు

షిల్లాంగ్, మార్చి 10

మార్చి 23 ఉదయం తొమ్మిది గంటలకు అస్సాం నూతన శాసనసభ సమావేశ మవ్వాలని అస్సాం గవర్నర్ జనరల్ జాగేశ్ నేడు ప్రకటించారు.

మైసూరు నుండి రాజ్యసభకు అభ్యర్థులు

బెంగుళూరు, మార్చి 10

మైసూరునుండి రాజ్యసభకు ఈక్రింది వారిని అభ్యర్థులుగా మైసూరుప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికలకమిటీ సూచించింది. వారు: మాజీ మంత్రి శ్రీ టి. సిద్ధలింగయ్య, శ్రీ కె. ఆర్. ఆచార్ (యం. పి.), శ్రీ పాటిల్ పుట్టప్ప (పాత్రికేయుడు).

మైసూరునుండి రాజ్యసభకు ఎన్నుకోవలసిన అభ్యర్థులు నలుగురు.

బీహార్ శాసనసభ

పాట్నా, మార్చి 10

బీహారు శాసనసభ ప్రథమ సమావేశం మార్చి 14 న ప్రారంభమై మే 22 వరకు కొనసాగుతుందని తెలుస్తోంది.

ఉపమంత్రుల నియామకానికి వ్యక్తిగతంగా తానువ్యతిరేకిని

కానని పత్రికావిలేకరులకు శ్రీ సంజీవరెడ్డి వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైద్రాబాద్, మార్చి 11

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కానున్న శ్రీ నీలం సంజీవరెడ్డి ఇవాళ ఉదయం ఢిల్లీనుండి ఇక్కడికి తిరిగి వచ్చారు

విమానాశ్రయంవద్ద వీరికి పెక్కుమంది అనుయాయులు, మిత్రులు, మంత్రిపదవులను కాంక్షిస్తున్నవారు, తదితరులు స్వాగతమిచ్చి, పూలమాలలతో నింపివేశారు

తర్వాత శ్రీ సంజీవరెడ్డి తాను బసచేస్తున్న అతిథిగృహంలో పత్రికా విలేకరులతో ముచ్చటిస్తూ, బహుశా సాయంత్రంలోగా తన మంత్రివర్గ జాబితాను గవర్నర్‌కు అందజేస్తామని అన్నారు

రేపు ఉదయం నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేస్తుంది

తన మంత్రివర్గంలో ఉపమంత్రులుంటారా అని విలేకరులడుగగా "నేనింకా ఒక నిశ్చయానికి రాలేదు వ్యక్తిగతంగా ఉపమంత్రులను నియమించడానికి నేను వ్యతిరేకిని కాను. కాని ఇంకా నేను ఎట్టి నిర్ణయానికీ రాలేదు" అని అన్నారు.

"తాత్కాలికంగా నా మంత్రివర్గ సభ్యులను నిర్ణయించుకొన్నాను కాని గవర్నర్‌కు తెలియ చేయకముందే ఆ పేర్లను బయటపెట్టడం ధర్మం కాదు" అని శ్రీ సంజీవరెడ్డి పత్రికా విలేకరులతో అన్నారు

శ్రీ సంజీవరెడ్డి ఇవాళ సాయంత్రం అయిదు గంటలకుపత్రికావిలేకరులతో గోష్ఠి జరుపుతారు అపుడు బహుశా పేర్లను బయట పెట్టవచ్చు

సంజీవరెడ్డి మంత్రివర్గంలో 12 మంది మంత్రులు, ఎనిమిదిమంది ఉపమంత్రులు ఉంటారనీ, ఉపమంత్రులను తర్వాత నియమిస్తారనీ తెలుస్తుంది.

పార్లమెంటు తుది సమావేశం

రాష్ట్రపతి కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 10

రాష్ట్రపతి కాబోయే డా. రాజేంద్రప్రసాద్ ప్రస్తుత పార్లమెంటు తుదిసమావేశాన్ని ప్రారంభించడానికై ఈ నెల 12వ తేదీ రాష్ట్రపతి భవన్ నుండి పార్లమెంటు భవనానికి రాజలాంఛనాలతో వస్తారు.

ఆయన ఆరోగ్యం దృష్ట్యా ఉత్సవానికి సంబంధించిన కొన్ని ఏర్పాట్లు కుదింపు చేయబడ్డాయి. ఇప్పటికి సూచించిన ప్రకారం, రాష్ట్రపతి తన ప్రసంగం పూర్తిగా కాని, కనీసం అందులో ఒకభాగం కాని హిందీలో చదువుతారు ఆయన ప్రసంగం ఇంగ్లీషుపాఠాన్ని ఉపరాష్ట్రపతి డాక్టరు రాధాకృష్ణన్ చదువుతారు.

బీహార్ కాంగ్రెసు నేత ఢిల్లీ పయనం

పాట్నా, మార్చి 10

బీహార్ శాసనసభ కాంగ్రెసుపార్టీ నాయకుడుగా యెన్నుకోబడిన పండిత బినోదానందఝా తన నూతన మంత్రివర్గ నిర్మాణం విషయమై అధిష్ఠాన వర్గంతో సంప్రతించి రావడానికి నేడు సాయంత్రం ఢిల్లీకి బయలుదేరి వెళ్ళారు

కొత్తమంత్రివర్గం మార్చి 18న నేడీన ప్రమాణ స్వీకారం చేస్తుంది.

శ్రీమతి కెన్నెడీకి స్వాగత సన్నాహం

న్యూఢిల్లీ, మార్చి 11

రేపు ఇక్కడికి రానున్న అమెరికా అధ్యక్షుని సతీమణి శ్రీమతి జాక్విలిన్ కెన్నెడీకి ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, ఆయన కుమార్తె శ్రీమతి ఇందిరాగాంధీ స్వాగతం చెబుతారు.

శ్రీమతి జాక్విలిన్ కెనెడీ ఆమె పోదరి లీ కుమారి కరోలిన్ కెనెడీ కామన్వెల్త్ రజతోత్సవాలకు ఉంటారు. వీరు భారత రాజధానిలో మూడురోజులు ఉండి, తర్వాత ఆరురోజులు ఇతర ప్రదేశాలను సందర్శిస్తారు 21 వ తేదీ వీరి పర్యటన ముగియనున్నది పశ్చిమపాకిస్థాన్‌కు వెళ్ళుతారు. అక్కడ అయిదు రోజులు ఉంటారు

శ్రీమతి జాక్విలిన్ భారత పర్యటన సందర్భంలో, ఆమె వెంట 50 మందికి పైగా భారత, విదేశ పత్రికావిలేకరులు, సినిమా, టెలివిజన్ కెమెరామెన్, దాదాపు మంది మహిళా రిపోర్టర్లు ఉంటారు వీరికి అన్ని సౌకర్యాలు కలిగించడానికై భారత ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసింది.

క్యూబాఫిర్యాదు

వి. రా. సు, మార్చి 10

అమెరికా తనపై దాడిచేసిందని క్యూబా తెచ్చిన కొత్తఫిర్యాదు ఇంతకు పూర్వం నిరాకరించబడిన పాత ఆరోపణల రూపాంతరి మేనని అమెరికా ప్రతినిధులు గతరాత్రి అన్నారు.

క్యూబాఫిర్యాదు విచారణకు భద్రతా మండలి బుధవారం సమావేశం కానున్నది.

ఫ్రెంచి, ఆల్జీరియా చర్చలలో సైనిక సమస్యలు

రోమ్, మార్చి 10

ఫ్రెంచి, స్వతంత్ర ఆల్జీరియా ప్రభుత్వాలకు చెందిన ఎనియాన్ పాలుగుతూన్న సంప్రతింపులలో కొన్ని సైనిక సమస్యలు చర్చకు వచ్చాయనీ, దానిలో చర్చలు మొదటంత తేలుగా సాగడంలేదనీ ఆల్జీరియా ప్రతినిధివర్గం వారు తెలిపారు

ఆల్జీరియా స్వాతంత్ర్య ప్రకటన తరువాత ఆల్జీరియాలో ఫ్రెంచి సేనల ఖర్చులు, అవినిర్వహించే పాత్ర దక్కకు వచ్చాయన్నారు. సైనిక సమస్యలు, మినహాయించి, ఇతర సమస్యలపై ఈ వేళకూడా చర్చలలో అభివృద్ధి ఉందని తెలుస్తుంది.

మంత్రివర్గంనుండి అల్లూరికి స్వస్తి

రాజ్యసభకు అభ్యర్థిగా కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 10

ప్రస్తుత ఆంధ్ర మంత్రివర్గంలో పబ్లిక్‌వర్క్స్ శాఖా మంత్రిగావున్న శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును రాజ్యసభకు కాంగ్రెసు అభ్యర్థిగా కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు నిర్ణయించింది.

దీనితో ఆయన సంజీవరెడ్డి మంత్రివర్గంలో తప్పకుండా వుంటాడని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలకు ఆధారం లేదని ఖచ్చితంగా తేలిపోయింది.

ఆంధ్రనుండి రాజ్యసభకు కాంగ్రెస్ తరఫున పోటీచేయడానికి నిర్ణయించబడిన వారిలో శ్రీ అల్లూరితో పాటు శ్రీ నూకల నరోత్తమరెడ్డి, శ్రీమతి అమ్మన్నరాజా, శ్రీ బి. కేశవరావు వున్నారు

కాంగ్రెసు కేంద్రపార్లమెంటరీ బోర్డు నేటి సమావేశంలో వచ్చే రాజ్యసభ ఎన్నికలకు మరో 20 మంది అభ్యర్థులను నిర్ణయించింది

ఆంధ్ర, అస్సాం, బీహార్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పంజాబు, పశ్చిమ బెంగాల్ లనుండి అభ్యర్థులను నిర్ణయించింది

ఇప్పటికి మొత్తం 49 ఖాళీలకు అభ్యర్థులను నిర్ణయించింది

కాంగ్రెసు సభ్యులు 62 మంది రిటైర్ అవుతున్న పుటికీ రాష్ట్ర శాసన సభల్లో తన సంఖ్యాబలం తగ్గిందున 49 స్థానాలే కాంగ్రెసు పోటీ పడుతున్నది,

మనిషిగా వ్యాఖ్యలో దోషత్వం మైంది.

శ్రీ సంజీవరెడ్డి 12వ తేదీ సాయంత్రం ఢిల్లీకి వెళ్ళేముందు తనను కలుసుకొని తన మంత్రివర్గంలో చేరవలసిందిగా కోరానని, తాను అందుకు అంగీకరించానని శ్రీ అల్లూరి చెప్పారు. రాజ్యసభ అధ్యక్షత్వానికి తాను దరఖాస్తు పెటడంగాని, రాష్ట్రపతి జక్కయాలను విడిచిపెట్టే ఉద్దేశ్యంగాని ఎప్పుడూ వెలిబుచ్చలేదని అన్నారు.

తర్వాత శ్రీ అల్లూరి ముఖ్యమంత్రి భవనానికి వెళ్ళారు అక్కడ అల్లూరి, పళ్ళంరాజు, సంజీవయ్య, బి. వి. రాజు, పెమ్మరాజు వెంకట్రావుగార్లు తాజా పరిణామాలపై చర్చించుతారు. రాజ్యసభ అధ్యక్షత్వంపై అల్లూరి తీసుకోవలసిన వైఖరిని గురించి కూడా చర్చిస్తారు. (వి. వి.)

"రాష్ట్ర రాజకీయాలు వదలి వెళ్ళానన లేదు"

రాజ్యసభఅభ్యర్థిగా తన పేరుసూచించడం ఆశ్చర్యకరమని అల్లూరి వెల్లడి

హైదరాబాద్, మార్చి 11

రాజ్యసభకు అభ్యర్థిగా తన పేరు కేంద్ర కాంగ్రెస్ పార్లమెంటరీబోర్డు నిర్ణయించడంగురించి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజును నేడు పత్రికా విలేకరులు ప్రశ్నించగా, అది తనకు ఆశ్చర్యం కలిగించిందని అన్నారు ఈ నిర్ణయం తనకు అభిమతంగా లేదని, స్పష్టంగా ఆయన పదే పదే నుడివటంబట్టి తెలుస్తూ వేవుంది. శ్రీ సంజీవరెడ్డి తనను సూచించి, తనను వదిలించుకోవాలనే దానికి ఈ ఛండాలపు యెత్తు వేశారనే స్పష్టమైన ధ్వని కనిపిస్తుంది.

శ్రీ అల్లూరి మాట్లాడుతూ "నేను రాష్ట్ర రాజకీయాలు వదలి వెళ్ళానన లేదు" అన్నారు.

సరిహద్దు సమస్యా పరిష్కారానికి చైనా కొత్త ప్రతిపాదన

చర్చలు ప్రారంభించాలనీ, టిబెట్ ఒప్పందం పునరుద్ధరించాలనీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 10

భారతదేశంలో సాధారణ ఎన్నికలు ముగిశాయి కనుక ఉభయదేశాలమధ్య ఏర్పడిన సరిహద్దువివాదాన్ని పరిష్కరించుకోడానికి ఇప్పుడు చర్చలు ప్రారంభించవచ్చునని చైనాప్రభుత్వం భారతదేశానికి ప్రతిపాదించింది.

టిబెట్ ఒడంబడికను పునరుద్ధరించడానికి చర్చలు ప్రారంభించాలనికూడా చైనా తన తాజా వర్తమానంలో ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. ఈ ఒడంబడిక యీ సంవత్సరం జూన్ నెలతో అంతం కాబోతున్నది

"భారతదేశంలో చైనా ఆక్రమించిన విశాల భూభాగాలను ఖాళీ చేసేవరకు టిబెట్ ఒడంబడిక పునరుద్ధరణ విషయం చర్చించడానికి తాము యిష్టపడబోమని" భారతదేశం లోగడ చైనాకు తెలియజేసింది.

దీనికి సమాధానంగానే చైనా యిప్పుడు వర్తమానం భారతదేశానికి పంపింది

చైనా వర్తమానంలోని వివరాలు ఇంకా తెలియరావడంలేదు కాని ఈ వర్తమానాన్ని భారతి ప్రభుత్వం ఉన్నతస్థాయిలో పరిశీలించుతున్నదనీ, పోరు వారం ప్రారంభం కాను న్న పార్లమెంటు సమావేశంలో దీనినిగురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయవచ్చునని తెలుస్తోంది.

బర్మా రాజ్యాంగచట్టాన్ని తిరగవ్రాయడానికిసన్నాహం

ఇది పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికేనని నెవిన్ వివరణ

రంగూన్, మార్చి 10

బర్మా రాజ్యాంగ చట్టాన్ని తిరగ వ్రాయడానికి బర్మా సైనిక ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నదనీ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడానికే ఈ చర్యను తీసుకుంటున్నామని సైనిక ప్రభుత్వ సమితి అధ్యక్షుడు జనరల్ నెవిన్ నేడు ప్రకటించారు.

నెవిన్, చిన్ రాష్ట్రాల మాజీ మంత్రులకు జనరల్ నెవిన్ ఈ విషయాన్ని తెలియజేశారు. వీరు నెవిన్‌కు ఒక విజ్ఞప్తిచేస్తూ, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించవలసిందిగా అభ్యర్థించారట

సైనిక ప్రభుత్వసమితి, జనరల్ నెవిన్‌కు శాసన,న్యాయ, కార్యనిర్వహణాధికారాలన్నింటిని దఖలుపరిచింది. జాతీయ సమైక్యతకు ప్రమాదం తెచ్చి, దేశ అంతర్యుద్ధ పరిస్థితి కుదుటపడిన వెంటనే తాను రాజ్యాధికారం నుండి వైదొలగుతానని జనరల్ నెవిన్ ఈ మాజీమంత్రులకు తెలియజేశారు.

నూతన రాజ్యాంగచట్టంలో ఉండే విషయాలపై రాష్ట్రాల ప్రతినిధులు యితర కేంద్ర నాయకుల అభిప్రాయాలను తెలుసుకుంటానని ఆ తరువాతనే దానికి తుదిరూపం యిస్తానని నెవిన్ అన్నారు.

విజయవాడకు నీల్ ఫ్రేజర్ కృష్ణస్లరాక

టెన్నిస్ ఎగ్జిబిషన్ పోటీలు

విజయవాడ, మార్చి 10

స్థానిక ఆంధ్ర జింఖానా క్లబ్ మైదానంలో ఈ నెల 27 వ తేదీన జరిగే టెన్నిస్ ఆట ప్రదర్శన పోటీల్లో పాల్గొనడానికి ఆస్ట్రేలియాకు చెందిన వింబుల్డన్ ఛాంపియన్ నీల్ ఫ్రేజర్ అతని సోదరుడు జాన్ ఫ్రేజర్, ప్రఖ్యాతి భారతీయ ఛాంపియన్ రామనాథన్ కృష్ణన్, శ్రీ నరేష్ కుమార్ గార్లు వస్తున్నారు

ఆంధ్రసోదరులకు అపూర్వఅవకాశము!
శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలివారి స్టేజినాటకము
హైదరాబాద్ - గాంధీభవనం హాలులో
24-3-62 రాత్రి 10 గం. శనివారం
భూకైలాసం
ప్రఖ్యాత సినిమానటుడు శ్రీ S. V. రంగారావుగారి రావణ పాత్రను స్టేజిమీద చూచే అవకాశము.
—నటవర్గం—
S. V రంగారావు, P. నూరిబాబు, శ్రీమతి రాజేశ్వరీదేవి, సంధ్య, డాక్టరు శివరామకృష్ణయ్య, మోదుకూరి, బి. వి. బ్రహ్మయ్య వగైరా.
రేట్లు: 10, 5, 3, 2.

భారతదేశానికి తూర్పుజర్మనీ రసాయనపరిశ్రమ యంత్రాలు

ఉభయ దేశాల వర్తక సంస్థల మధ్య ఒడంబడిక

తూర్పుబెర్లిన్, మార్చి 10

ప్రాణవాయువును తయారు చేసే యంత్రాలను, ఇతరరసాయనిక పరిశ్రమ యంత్రాలను భారతదేశానికి సరఫరా చేయడానికి తూర్పుజర్మనీ అంగీకరించింది

3 కోట్ల 30 లక్షల జర్మనీ వాణిజ్యమార్కుల విలువగల యంత్రాల దిగుమతికి ఉభయదేశాల వర్తక సంస్థలకు మధ్య ఒప్పందం కుదిరింది. ఈ యంత్రాలలో 63 శాతపు మీటర్ల ప్రాణవాయువు ఉత్పత్తి యంత్రాలుకూడా ఉన్నాయి

యునూకు బుద్ధగయ ప్రవాసమా?

రంగూన్, మార్చి 10

అధికారంనుండి తొలగింపబడిన బర్మా ప్రధాని యూ నూను కొద్దికాలంలో విడుదల చేస్తామనీ, ఆయన మతబోధ చేసుకుంటూ ఉండటానికి స్వేచ్ఛయిస్తామనీ జనరల్ నెవిన్ తనను కలుసుకున్న మంత్రివర్గ మాజీ సభ్యులిద్దరికి తెలియపరిచారు యూనూ కోరితే, బుద్ధగయకు వెళ్ళడానికి అనుమతి యిస్తామని నెవిన్ అన్నాడు

12వ తేదీ సెలుర్ లుఇంజనులుకొనడానికి సుమారు రు 13 కోట్లను భారతదేశానికి అమెరికా ఋణం ఇచ్చింది.

తిరిగి పోటీకి బాబూ బచన్ సింగ్ సంసిద్ధత

తన అపహరణ స్టంటు అన్నవారికి సవాలు

లూథియానా, మార్చి 9

తన అపహరణ నిజానిజాలు ప్రజలు తెలుసుకొనడానికి వీలుగా శాసనసభ్యత్వానికి రాజీనామాచేసి, తిరిగి పోటీకి నిలబడడానికి సిద్ధంగా ఉన్నానని బాబూబచన్ సింగ్ నేడొక పత్రికా ప్రకటన చేశారు

లూథియానా నియోజకవర్గంనుంచి పంజాబు శాసనసభకు నామినేషను దాఖలుచేసిన పిమ్మట బాబూబచన్ సింగ్ అదృశ్యమై విషయం, ప్రత్యర్థులు తనను బలవంతంగా ఎత్తుకు పోయారని ఆయన ఆరోపిస్తున్న విషయం పాఠకులకు విదితమే.

ఇజ్రాయిల్ జాతీయుడైనా మానికి దళానికి చెందిన విమానాలన్నీ వైమానికి పిట్టబండికి, కంపెనీకిమధ్య గల్పిన పేచీ మూలంగా ఆగిపోయాయి.



శ్రీ సంజీవ"య్య" మంత్రి వర్గం పోయింది; శ్రీ సంజీ "రెడ్డి" మంత్రి వర్గం వస్తోంది.

పోయినవారూ కాంగ్రెస్ వారే, వచ్చేవారూ కాంగ్రెస్‌వారే. వీరా ఎంతోరిభిస? ఎంత పాడావుడి! ఎన్ని రాయబారాలు! ఎన్ని చర్చలు! ఎన్ని విజ్ఞాపనలు! ఎన్ని కేడికోట్లు! కాని అంతా కాంగ్రెస్ వారే 'అంతా శ్రీవైష్ణవులే' అన్న సామెతలాగుంది

నిన్నగాక మొన్న ఎన్నికల్లో 'వచ్చి చాయంగల నిన్నపాటలో' వచ్చారు కాంగ్రెసువారు. అనేక మంది నాయకులు ఎన్నికలరంగంలో రాలిపోయారు మెజారిటీ 176 కి దిగజారింది. ప్రజలు తమ ముఖ రాజకీయాలను నిరసిస్తూ ఇచ్చిన తీర్పు అని గ్రహించుకోవడమా? పత్రికలన్నీ ఈ విషయాన్నే చెప్పినపుడైనా గుర్తించొద్దూ?

అలాంటి గుర్తించేబుద్ధి కాంగ్రెసువారికి ఉందనుకోవడం, ఉంటుందనుకోవడం 'ఆశయన ఉంటే ..' అన్న సామెత గుర్తుకు వస్తోంది.

ఎన్నికలయి తెల్లారకుండానే నాయకత్వ పదవికి పోటీలు, ముఖాలప్రచారం ప్రారంభమయ్యాయి. తమవారికి ఎందరికి తియారు తిండి తినమని హెచ్చరించి, అప్పటి అధికార ముఖా నాయకత్వం ఢిల్లీ పోయింది. తిరిగివచ్చింది గోదాలోకి దిగకుండానే వెల్లకిల పడ్డారు.

అదేమిటంటే, నెహ్రూ చెప్పాడన్నారు. వారి అనుయాయులందరూ అప్పబడిపోయారు కొంతమంది ఆగ్రహావేశులయ్యారు వీరా ఏమి చేస్తారు? వారి నాయకత్వం వారిని గంలో ముంచింది. ఐతే, తమకు మాత్రం మన త్రివర్ణంలో నీలం రిజర్వు చేసుకోడానికి వీలైన ప్రయత్నాలు చేసి, తెచ్చుకోగల్గిన మేరకు హామీలు పుచ్చుకొనివచ్చి, మరీ గంలో ముంచేశారు తమ భక్తులను.

ఈ పరిణామాలు ముందే పసిగట్టిన కొంతమంది ప్లేటు ఫిరాయించేశారు. బోల్డు తిప్పేశారు. తామిదివరకే సంజీవ రెడ్డి భక్తులమైనట్లు, అందరికన్న పెద్ద దండలు వేశారాయనకు. మూసి వెల్లని పాలలాగానుసలేకో శ్రీ సంజీవరెడ్డికి తెలియదా!

శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రిపదవి వదలి పెట్టి వెళ్లిన తరువాతి ఆంధ్రదేశం ఎన్నోసార్లు వచ్చారు, వెళ్ళారు ఆయన పరిచయభక్తులెవరో కొంతమంది మాత్రం మీ నాకోసం యానికి వెళ్ళేవారు. ఏమయ్యా మీరు ఎందుకు వెళ్ళలేదు అని రెండోసారి అడిగితే, మాకు తెలియదేయలేదనో, మా కార్డు లేదనో పాకు చెప్పేవారు లేకపోతే పరిగ్గా ఆ సమయానికి రాజధానిసుంచి వుడాయించేవారు. మరి ఈసారి ఆహ్వానాలు వచ్చాయనా ఇంతమంది కాంగ్రెస్‌వారు విమానాశ్రయానికి వెళ్ళింది? మొన్న జరిగిన స్వాతంత్ర్యం ఇదివరకే ఎప్పుడూ జరగలేదు. ఎందుకు జరగదు? ఢిల్లీకూడా పలకరించారని శ్రీ సంజీవరెడ్డి సెలవిచ్చారు అవును మరి, చెల్లం ఉన్నప్పుడే చీమలు చేరతాయి.

ప్రభుత్వ అతిథి భవనంలో బస చేశారు అయినా అక్కడున్న రెండు జిల్లాల ఆ అతిథిభవనంలో ఉన్న ఇతర అతిథులెవరికీ బహుశా తాగిద్రవట్టుకుండదు వందలాది ఖద్దరు వేష ధారులతో చేపల సంతలా తియారాయింది

నాకు మంత్రి పదవి కావాలని కొందరూ, మాకాడికి మంత్రి పదవి ఇమ్మని కొందరూ వచ్చారు ఫలానా కాడికి మంత్రిపదవి ఇవ్వబడ్డని వచ్చిన ప్రతినిధివర్గాలు కూడా ఉన్నాయి. ఇంకా కొంతమంది, మాకు మంత్రి పదవులు అక్కర్లేదు కాని ఒక రాజ్యసభ టిక్కెట్టు ఇవ్వగలరనీ, తమాషా చూద్దామని కొందరూ చేరారు. సరే ఇంతమంది కాంగ్రెసువాళ్ళు చేరినపోట బేజులు కొట్టేసేవాళ్ళుకూడా చేరారని వేళ చెప్పనవసరంలేదు

కాని వాస్తవం ఏమిటంటే, అటు సంజీవరెడ్డి అనుయాయులూ, ఆయన ప్రతిపాదనలు కాని ఒకరికి ఆయనంటే భక్తి వుందని అక్కడ చేరినవారి ఇష్టాగోష్ఠి వింటే యెవరికీ అనిపించదు

ఆయన నిరంకుశుడనీ, ఆ మహా భక్తుడింకెంద ఇక చిన్నచెటు మొలవకపోనీ, ఇట్టిమనిషి అనీ, యెదురు చెప్పితే బ్రతకలేదనీ, ఈవిధంగా మాట్లాడే వారేకాని, ఒక మంచిమాట, ఒక పల్లనిమాట ఆయనగురించి చెప్పేవారు ఫాలా చెదుమాత్రం కనపడ్డాడు.

ఆయనది "నిరంకుశ ధోరణి" అని శ్రీమతి బి రాజ్యలక్ష్మి 'ఆంధ్రజనత' పత్రికలో వ్యాఖ్యానించింది.

బహుశా ఆయనను వందలమంది ఇంటర్వ్యూ చేసి ఉండవచ్చు. ఎవరికి ఏమి చెప్పాలో మనకు తెలియదు కాని ఇంటర్వ్యూ జర్నలిస్టుడ్డ వారందరూ ఒక చోట కూడి తమలో మాట్లాడిన విషయాలను సరిపోల్చుకుంటే మాత్రం ఎంత రంజుగానో ఉంటుంది.

ఏదో పడుచువాళ్ళకు మంత్రికావాలనో, మరేమైనా కావాలనో కోర్కె లుండవచ్చు. కాని కాసనసభ్య పితామహునికికూడా ఇంకా రాజ్యసభలో కూర్చోవాలనే కోర్కెను వెల్లడించారట. ఆయన నిన్నగాక మొన్న కిళ్ళు తెలిచిన ఒక కుర్ర కాంగ్రెస్ నాయకుడి రికమండేషన్ కోసం ప్రాధేయపడ్డారట ఏమిటర్మ!

కాంగ్రెస్‌ను భుజానవేసుకొని బలపరిచిన అన్ని పత్రికలకన్న అత్యధికి సర్క్యులేషన్ కలిగిన ఒక పత్రికి సంపాదకుడు లూకరు కూడా ఈ పాడు విడిలో హైదరాబాద్ వచ్చేశారు ఇంటర్వ్యూకోసం నానా పాటు పడ్డారు. ఇంతకూ దొరికింతో లేదో. ఆయన కేమి కోరిక లున్నాయో మరి.

ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోయింది' పాపం ఆ నెహ్రూయే అడ్డుపడక పోతే, ఏమి జరిగేదో మరి. శ్రీ సంజీవయ్య సంజీవరెడ్డిపేరు ప్రతిపాదిస్తూ, నాలుగు పంక్తుల ఉపన్యాసం ఇవ్వడం ద్వారా ఆయన తన మనస్థితిని వెల్లడి చేసుకొన్నారు.

శ్రీ సంజీవరెడ్డి ఉపన్యాసం మీరంతా పత్రికలో చదివే ఉంటారు కాంగ్రెస్‌లో తన ప్రతిక్షేపులంటే ఆయనకు ఎంత ద్వేషం, అసహ్యం ఉందో ఆయన ఏమీ దాచుకోలేదు గలిచేస్తూ, అపహాస్యం చేస్తూ, వ్యంగంగా విసుర్లు విసురుతూ ఆయన చేసిన ఉపన్యాసం, దానికి తాత్పర్యాలు అయినా, అంతా ఒక ప్రక్క భుజాలు తడుముకుంటూనే, మరో ప్రక్క తమకు కాదన్నట్లు బుజ్జి చేసుకొని ఇప్పటికీ కొట్టాయి. అదేమి కాంగ్రెసు వాళ్లో, అదేమి నాయకత్వమో, మళ్ళా వీరంతా గప్చుప్‌లో నిరంకుశత్వం ఉందని విమర్శిస్తారు!

ఎన్నికల ప్రచార సందర్భంలో శ్రీ సంజీవరెడ్డి ఒక సారి ఢిల్లీ వెళుతూ "నేనేమి చేసినా నా మీద పత్రికలు ధ్వజం ఎత్తాయి" అని బాధపడ్డారు అలాఆయనమీద దుమారంలేపిన పత్రికలనీ, నిన్నా మొన్నా, ఆయన్ని హాండలేకి తిట్టిన్నుపుతున్నాయి బహుశా ఇలాంటి బాధ్యత కూడా దృష్టిలో ఉంచుకునే కాబోలు, ఇటీవల "నా మీద పాపం దూడనిశాళ్ళు అంతా ఢిల్లీ కూడా వచ్చి పలకరిస్తున్నా" రని, వారిపట్ల హేయభావం వెలుబుచ్చుతూ చమత్కరించారు.

ఏమయినాని కాయితీ, చిత్తశుద్ధి, లంచగొండులు కానివారిని మంత్రులుగా తీసుకొంటాననని శ్రీ రెడ్డిగారు చెప్పడం అంతా హర్షించాలి. కాని కిలిలేక లంచం, మేకిలేక లంచం పుచ్చుకొన్న మంత్రులుగల ఆయన పాతమంత్రివర్గం కన్నా నీకి తెచ్చుకొన్నా, ఫలానావారు మంత్రులుగా తీసుకోబడతారని పత్రికల్లో చదివినపుడూ, ఆహ్వానమీద వర్షంపడి, ఉత్సాహం పల్లారిపోతుంది.

ఆయన ముఖ్యమంత్రిగా ఉండగా లంచగొండు మంత్రి వర్గంలో లేరాలే ఇదివరకు జరిగిందేకాదు గింది. ఇలా అటువంటివారు ఉండరని ఆయన ప్రకటన ఉద్దేశమా?

అంతేకాదు తెలంగాణానుంచిపోయిన విశిష్టపార్టీ టిక్కెట్టుపై ఎన్నికబడ్డ ఒక కాసన సభ్యుడు ఒకభూమి కేసులో అరెస్టు చేయబడ్డాడు కాస్తా భుజం పోయినతర్వాత ఆయన కాంగ్రెసుకాసన సభ్యుడయిపోయాడు. మరొక కాసన సభ్యుడు ముఖ్యమంత్రిపై తీవ్రమైన ఆరోపణ చేశాడు కొన్నాళ్ళు పోయిన తర్వాత ఆయన కూడా కాంగ్రెస్ కాసనసభ్యుడై పోయినాడు ఇపుడు ఎన్నికయినవారిలో చాలమంది చరిత్రలు ఎవరికీ తెలుసునిచో మంత్రులని చెప్పబడుతున్నవారి జీవితాల చిట్టా అవర్ణాలు ప్రజలచేతుల్లో ఉన్నాయి

కాంగ్రెసులో గ్రూపులను గురించి మనమన్నారు. అది ఎంతవరకు ఆరంభంలో అదుపులో జరుగుతుందో చేడో రేపో తెలుస్తుందిలా.

సరే కాంగ్రెసులో ఆయన ఏమి చేసుకొంటే మనకేం? ప్రజలకు సంబంధించినంతవరకు రాష్ట్ర పారిశ్రామికీకరణ, నిమ్నవర్గపారిజనం, లంచగొండితనం లేని, పరిపాలనాధ్యవస్థ - ఈ కొండూ, రాష్ట్రంలో తక్షణ సమస్యలు ఇవి లభిస్తాయో లేదో వేచిచూద్దాం.

"అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బుకి" పోలెండు సమ్మతి

ఐరాస, మార్చి 10

స్వీడన్ విదేశాంగమంత్రి ఆస్కార్ అండర్ ప్రతిపాదించిన "అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బు"లో చేరడానికి పోలెండు ప్రభుత్వం తన సంసిద్ధతను నిన్న, ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కి తెలియజేసింది.

"అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బు (సంఘం)"ని ఏర్పరచాలన్న స్వీడన్ ప్రతిపాదనను ఐరాస సర్వసభ్య మహాసభ ఇటీవల ఆమోదించింది ఆ తీర్మానం జరిగిన తరువాత, అణ్వాయుధాలు లేని దేశాలన్నిటికీ యూథాంట్ ఒక ప్రశ్నావళిని పంపారు దీనికి పోలాండు పుత్రుడు పోలెండు పై విధంగా తన సంసిద్ధతను తెలిపింది.

మధ్యయూరప్‌లో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఎర్పరచాలని 1957 అక్టోబరులో పోలెండు విదేశాంగమంత్రి రపాకి చేసిన ప్రతిపాదనను పోలెండు ప్రభుత్వం నిన్నటి తన జేఖలో యూథాంట్ దృష్టికి తెచ్చింది.

కెన్యాలో బ్రిటిష్ సైనిక స్థావరాలు

అంగీకరించబోమని జాతీయ నాయకుని ప్రకటన

నైరోబి, మార్చి 9

కెన్యాకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కెన్యాలో ఎక్కడా బ్రిటిష్ సైనిక స్థావరాలు వుండడానికి తాము అంగీకరించబోమని కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ("కానూ") నాయకుడు మామాజోమో కేడు "డిలీనేషన్" పత్రికలో ప్రకటన విడుదల చేశారు కెన్యా ఆర్థిక రంగానికి ఏటా 1 కోటి పౌండ్ల స్టెర్లింగు ధనం నష్టం వస్తోందన్నారు కెన్యా స్వాతంత్ర్యం పొందిన అనంతరం కూడా బ్రిటిష్ సైనిక స్థావరాలు యిక్కడ వుండడమంటే, అది సహించరాని విషయమే గాకుండా, జాతీయ సార్వభౌమధికారాన్ని భంగపరిచినట్లేనని కేకోజో అన్నారు

కాకినాడ మోటార్ కంపెనీ వివాదం

పనివారికి అనుకూలంగా అధికారి తీర్పు

హైదరాబాద్, మార్చి 10

కాకినాడలోని శ్రీ రామదాసు మోటారు కంపెనీ మేనేజ్‌మెంటువారు నిటీచెకింగ్ యిన్‌స్పెక్టరును కొంతమందిని, ఒక ఆఫీసు కుర్రవాణ్ణి పని నుండి తొలగించిన విషయమై ఏర్పడ్డ వివాదంపై తీర్పునకు మధ్యవర్తిగా నియమింపబడ్డ కార్మికశాఖకు చెందిన స్పెషల్ ఆఫీసరు శ్రీ కె విశ్వనాథ రెడ్డి తన తీర్పును ప్రకటించారు.

ఈ తీర్పు ప్రకటించినది లంగాయతూ పక్షం తొలగింపులలోగా శ్రీ రామదాసు మోటారు కంపెనీ మేనేజ్‌మెంటు తొలగించబడ్డ చెకింగ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ మామిడి రామారావును, ఆఫీసు కుర్రవాడు శ్రీ బత్తుల శేషగిరిరావును తిరిగి పనిలోకి తీసుకోవాలని తీర్పులోవుంది. వీరికి తొలగించే సమయానికి ఎంత జీతం యిస్తున్నారో అంత జీతాన్ని మేనేజ్‌మెంటు ఇక ముందుకూడా యివ్వాలని పై తీర్పులో వుంది. తొలగించినది మొదలు తిరిగి వారు పనిలోకి తీసుకోబడే వరకూ వారికి వేతనం యివ్వక్కర్లేదుగాని వేతనం లేకుండా సెలవు కాలంగా పరిగణించాలని, సర్వీస్ బ్రేక్‌గా భావించరాదని ఆ తీర్పులో వుంది

మిగతా చెకింగ్ ఇన్‌స్పెక్టర్లను గూర్చి చెప్పుతూ, వారికి జీతం యివ్వాలని, ఇదిగాక రిటైరింటు చేసినందుకు నష్ట పరిహారం యివ్వాలని, తీర్పులో వుంది. ఇదిగాక ఆనాటి నష్ట పరిహారంగా మేనేజ్‌మెంటువారికి ఒక నెల జీతం యివ్వాలని, ఇదంతా పదిహేను రోజులలోపు జరగాలని తీర్పు చెప్పింది.

కేరళలో మరో ఇద్దరి అరెస్టు

త్రిచూర్, మార్చి 10

మార్చి 4వ తేదీన కేరళలో ముఖ్యమంత్రిని రాతితో కొట్టిన కేసు సందర్భంలో నేడు మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు ఈ సందర్భంగా అరెస్టయినవారి సంఖ్య ఇప్పటికి 36

సభలు - సమావేశాలు

గుంటూరు జిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 14 వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు గుంటూరుజిల్లా యువజనసంఘ కార్యాలయంలో జరుగుతుంది.

* * *

పెనుగొండ నియోజకవర్గ కమ్యూనిస్టుపార్టీ ఎన్నికల సర్వసభ్య సమావేశం ఈ నెల 18 వ తేదీ 11 గంటలకు గుంటూరులో పట్టణ కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులో జరుగుతుంది.

పోర్చుగీసు ప్రభుత్వ రైతులపై విధించిన శిక్షల రద్దు

పాంజిమ్, మార్చి 10

పాత పోర్చుగీసు పాలనలో, ఒక సంవత్సరం ధూమపానధిక్కారం చేయకపోవడం మీద అడవులను, పర్వతాలను కాగు చేసే ఏర్పాటు లుండేవి. యీ పద్ధతి క్రింద శేరాలు చేశారని శిక్షలుపడ్డ రైతులు మహారు కాలంగు వేలమందికి ఆ శిక్షలు గిడ్డుగేనూ, సైనిక గవర్నరు ఉత్తరువులు జారీ చేశారు.

"అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బుకి" పోలెండు సమ్మతి

ఐరాస, మార్చి 10

స్వీడన్ విదేశాంగమంత్రి ఆస్కార్ అండర్ ప్రతిపాదించిన "అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బు"లో చేరడానికి పోలెండు ప్రభుత్వం తన సంసిద్ధతను నిన్న, ఐరాస ప్రధాన కార్యదర్శి యూథాంట్‌కి తెలియజేసింది.

"అణ్వస్త్ర రహిత దేశాల క్లిబ్బు (సంఘం)"ని ఏర్పరచాలన్న స్వీడన్ ప్రతిపాదనను ఐరాస సర్వసభ్య మహాసభ ఇటీవల ఆమోదించింది ఆ తీర్మానం జరిగిన తరువాత, అణ్వాయుధాలు లేని దేశాలన్నిటికీ యూథాంట్ ఒక ప్రశ్నావళిని పంపారు దీనికి పోలాండు పుత్రుడు పోలెండు పై విధంగా తన సంసిద్ధతను తెలిపింది.

మధ్యయూరప్‌లో అణ్వస్త్ర రహిత మండలాన్ని ఎర్పరచాలని 1957 అక్టోబరులో పోలెండు విదేశాంగమంత్రి రపాకి చేసిన ప్రతిపాదనను పోలెండు ప్రభుత్వం నిన్నటి తన జేఖలో యూథాంట్ దృష్టికి తెచ్చింది.

కెన్యాలో బ్రిటిష్ సైనిక స్థావరాలు

అంగీకరించబోమని జాతీయ నాయకుని ప్రకటన

నైరోబి, మార్చి 9

కెన్యాకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కెన్యాలో ఎక్కడా బ్రిటిష్ సైనిక స్థావరాలు వుండడానికి తాము అంగీకరించబోమని కెన్యా ఆఫ్రికన్ నేషనల్ యూనియన్ ("కానూ") నాయకుడు మామాజోమో కేడు "డిలీనేషన్" పత్రికలో ప్రకటన విడుదల చేశారు కెన్యా ఆర్థిక రంగానికి ఏటా 1 కోటి పౌండ్ల స్టెర్లింగు ధనం నష్టం వస్తోందన్నారు కెన్యా స్వాతంత్ర్యం పొందిన అనంతరం కూడా బ్రిటిష్ సైనిక స్థావరాలు యిక్కడ వుండడమంటే, అది సహించరాని విషయమే గాకుండా, జాతీయ సార్వభౌమధికారాన్ని భంగపరిచినట్లేనని కేకోజో అన్నారు

కాంగ్రెసుకు ఓటు చేయలేదని కక్ష

కక్కిరేణి గ్రామంలో దౌర్జన్య చర్యలు

వార్కాటుపల్లి, మార్చి 10

రామన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన కక్కిరేణి గ్రామంలో ఈ నెల 4వ తేదీ మండల కాంగ్రెసు కార్యదర్శి పిట్ట కృష్ణారెడ్డి తన అనుచరులైన సోమనబోయిన శివలింగం, రంగా వెంకయ్య, రంగా రాములు మొదలగు కొంతమంది గూండాలను వెంటబెట్టుకొని బుక్కా నారాయణగారి ఇంట్లో జొరబడి నారాయణగారిని, వారి అత్తగారైన మామమ్మను, నారాయణ భార్యయైన అనమామమ్మను "మీరు కాంగ్రెసుకు వోటు ఎందుకు వేయలేదని కొట్టి ఇంట్లోవున్న సామానులన్నీ చిందరవందర చేశాడు. గ్రామస్తులం గుమికూడేసరికి వెళ్ళిపోయారు

ఉదయం గ్రామస్తులందరికి తెలియజేసి, పోలీసుస్టేషనుకు వెళ్ళుదామని నారాయణగారు వెళ్ళుతుండగా, కృష్ణారెడ్డి పోలీసులకుకిపోస్టులిస్తే చంపేస్తానని బెదిరిస్తూ కొంతమంది గుండాలను వెంబడి ఉంచాడు నారాయణగారు గుండాలనుండి తప్పించుకొని ఈ నెల 7 వ తేదీ గ్రామమునపలుకు బ్రాంతి పూర్వకంగా రిపోర్టు చేశారు.

ఆసియా ఆర్థికాభివృద్ధి సంస్థ నిర్మాణం

ఐరాస ఆసియా - దూరప్రాచ్య ఆర్థిక కమిషన్ సమావేశంలో నిర్ణయం

టోకియో, మార్చి 10

ఆసియా దేశాల ఆర్థికాభివృద్ధికి ఒక ప్రత్యేక సంస్థను నెలకొల్పాలని ఐరాస ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక కమిషన్ సమావేశంలో నిశ్చయించారు.

ఆసియాదేశం ఆర్థికాభివృద్ధి సంస్థతోబాటు ఈ ప్రాంతానికంతకూ ఒక ప్రణాళిక సలహా సంఘాన్ని నెలకొల్పాలన్న నిర్ణయం పైసమావేశంలో జరిపారు

ప్రపంచ బ్యాంకుతో ఈ ఆర్థికాభివృద్ధి సంస్థ సంబంధాలు పెట్టుకోవాలని మలయా ప్రతిపాదించింది ప్రాథమికలకు, సాంకేతిక ప్రతినిధులకు శిక్షణ యివ్వడం ద్వారా ఈ సంస్థకు సహాయ పడతానని ఫ్రాన్స్, ఈ సంస్థకు సభ్య రాజ్యాలు ఇతోధిక విరాళాలివ్వాలని అమెరికా తెలియజేశాయి

'రక్షణ ఉత్పత్తిని పెంచండి'

ఆర్డినెన్సు ఫ్యాక్టరీ వర్కర్లకు శ్రీ కృష్ణమీనన్ విజ్ఞప్తి

కలకత్తా, మార్చి 10

రక్షణ ఉత్పత్తిని అధికం చేయడంలోను, సోర్సు, పరికరాల జాబితాన్ని అభివృద్ధి పరచడంలోను, వాటి దేశీకరణను అర్థికస్థాయి ఫ్యాక్టరీల కార్మికులు సంపూర్ణ సహకారం ఇవ్వాలని రక్షణ మంత్రి శ్రీ కృష్ణమీనన్ నేడు విజ్ఞప్తి చేశారు

మనం విదేశీ దిగుమతులపై ఆధారపడకుండా ఉండటానికి, విదేశీమారక ద్రవ్యం కూడబెట్టుకోవడానికి ఇది తోడ్పడుతుందని ఆయన ఆర్డినెన్సు ఫ్యాక్టరీల పారిశ్రామిక సమితి త్రిదీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ సమావేశం మూడురోజులు జరుగుతుంది కార్మిక సంఘాల, కర్మాగార కమిటీల ప్రతినిధులు, వివిధ ఆర్డినెన్సు ఫ్యాక్టరీల లేబర్ ఆఫీసర్లు సమావేశంలో పాల్గొంటున్నారు ఆర్డినెన్సు ఫ్యాక్టరీలలో పారిశ్రామిక సంబంధాలు, క్రమశిక్షణ, భద్రత, ఉత్పత్తి, ఉత్పాదకత, సంక్షేమకార్యక్రమాలు మున్నగు సమస్యలనుగూర్చి సమావేశంలో చర్చిస్తారు

ప్రధానంగా దేశ పారిశ్రామిక, ఆర్థికాభివృద్ధిపై ఆధారపడిన ఆర్డినెన్సు ఫ్యాక్టరీల ఉత్పత్తి విలువ అయిదేళ్ళ క్రితం 15 కోటి రూపాయలైతే, ఇప్పుడు 40 కోట్ల రూపాయలకు పెరిగిందని రక్షణ మంత్రి తెలిపారు.

అయినప్పటికీ మన అవసరాలకు తగ్గుతున్న సాయుధ సైన్యాల అవసరాలకు తగినంత ఉత్పత్తిని ఇంకా సాధించవలసి ఉందని, ఇందుకుగాను, కార్మికులు మొత్తం దేశ శ్రేయస్సు దృష్ట్యా తమ ప్రయోజనాలను త్యాగం చేయడానికి సంసిద్ధంగా ఉండాలని ఉద్బోధించారు దేశం పట్ల మన కర్తవ్యాన్ని అవగాహన చేసుకొని, భిన్నతా దృక్పథిని అలవర్చుకోవాలని, రహస్యాలు ఏ విధంగాను బయటికి పొక్కనివ్వరాదని విజ్ఞప్తి చేశారు నిర్మాణాత్మకమైన, బాధ్యతాయుతమైన పద్ధతిలో పనిచేసూ రక్షణ ఉత్పత్తి పెంచడానికి పూర్తిగా తోడ్పడాలని కోరారు

శ్రీ కృష్ణమీనన్ ఢిల్లీనుండి విమానంలో నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు ఆయనవెంట అడిషనల్ డిఫెన్స్ సెక్రటరీ శ్రీ ఆర్. పి పారధి ఉన్నారు

కాంగ్రెసుకు ఓటు చేయలేదని కక్ష

కక్కిరేణి గ్రామంలో దౌర్జన్య చర్యలు

వార్కాటుపల్లి, మార్చి 10

రామన్నపేట నియోజకవర్గానికి సంబంధించిన కక్కిరేణి గ్రామంలో ఈ నెల 4వ తేదీ మండల కాంగ్రెసు కార్యదర్శి పిట్ట కృష్ణారెడ్డి తన అనుచరులైన సోమనబోయిన శివలింగం, రంగా వెంకయ్య, రంగా రాములు మొదలగు కొంతమంది గూండాలను వెంటబెట్టుకొని బుక్కా నారాయణగారి ఇంట్లో జొరబడి నారాయణగారిని, వారి అత్తగారైన మామమ్మను, నారాయణ భార్యయైన అనమామమ్మను "మీరు కాంగ్రెసుకు వోటు ఎందుకు వేయలేదని కొట్టి ఇంట్లోవున్న సామానులన్నీ చిందరవందర చేశాడు. గ్రామస్తులం గుమికూడేసరికి వెళ్ళిపోయారు

ఉదయం గ్రామస్తులందరికి తెలియజేసి, పోలీసుస్టేషనుకు వెళ్ళుదామని నారాయణగారు వెళ్ళుతుండగా, కృష్ణారెడ్డి పోలీసులకుకిపోస్టులిస్తే చంపేస్తానని బెదిరిస్తూ కొంతమంది గుండాలను వెంబడి ఉంచాడు నారాయణగారు గుండాలనుండి తప్పించుకొని ఈ నెల 7 వ తేదీ గ్రామమునపలుకు బ్రాంతి పూర్వకంగా రిపోర్టు చేశారు.

రష్యాలో వ్యవసాయాభివృద్ధికి కొత్త కార్యక్రమం

మాస్కో, మార్చి 11

వ్యవసాయోత్పత్తిని పెద్దగా అభివృద్ధి చేయడానికి సోవియట్ ఇప్పుడొక కొత్త కార్యక్రమాన్ని చేపట్టిందనీ, అయితే అంతిమాత్రంచేత దేశ రక్షణగాని, పారిశ్రామిక రంగంగాని ఎంతమాత్రమూ కుంటుపడనీ, సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సభ్యుల, వ్యవసాయ నిపుణుల సమావేశం చివరిరోజున, ముగింపు ప్రసంగంలో అన్నారు. ఈ ప్రసంగం పూర్తి పాఠాన్ని 'టాస్' వార్తాసంస్థ నేడు ప్రచురించింది

సోవియట్ వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కమ్యూనిస్టుపార్టీ 22 వ మహాసభ ఆమోదించిన కార్యక్రమం పూర్తిగా నెరవేరుతుందనీ, అంతేకాకుండా పారిశ్రామిక రంగంలో లాగానే లక్ష్యాలను మించిపోవడం కూడా జరుగుతుందని పూర్తి విశ్వాసంతో చెప్పవచ్చునని, క్రుశ్చేవ్ తన ప్రసంగంలో అన్నారు.

"మన దేశంలో వ్యవసాయరంగంలో సంక్షోభం వచ్చిందంటూ పెట్టుబడిదారులను గోలపెట్టనివ్వండి. మన వ్యవసాయరంగంలో అటువంటి సంక్షోభం ఏమీలేదని మనకు తెలుసు" అని క్రుశ్చేవ్ అన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు: వ్యవసాయ సమస్యల పరిష్కారానికి ఇంకా ఎక్కువ కృషి సాధ్యమూ, అవసరమున్నూ.

వ్యవసాయరంగానికి ఎక్కువ సహాయం అందజేసేందుకు నిర్ణయాలు జరిగాయంటే అర్థం, దేశంలోని పరిశ్రమలకూ, దేశరక్షణకూ నష్టం కలిగేలాగా వ్యవసాయ రంగానికి సాధనాలను కేటాయిస్తామని కాదు, అని క్రుశ్చేవ్ స్పష్టపరిచారు

సోవియట్ దేశపు రక్షణలను బలపరచడం అనేది అత్యంత ప్రధానమైన కర్తవ్యం అందులోదీక్షతో ఆ కర్తవ్యాన్ని నెరవేరుస్తాం. మన సోషలిస్టు రాజ్యాంగ వ్యవస్థ ఉనికికీ, దాని అభివృద్ధికీ, విజయాలకూ, ఈ రక్షణే పునాదిరాయి, అని క్రుశ్చేవ్ నొక్కి చెప్పారు.

కేంద్రక మిటీసమావేశనిర్ణయం

సోవియట్ వ్యవసాయాభివృద్ధికి కేంద్ర కమిటీ సమావేశం ఒక పెద్ద కార్యక్రమాన్ని నిర్ణయించిందని 'టాస్' వార్తాసంస్థ నేడు ప్రకటించింది

"వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున అభివృద్ధి చేయడం కమ్యూనిజంనిర్మాణంలో ప్రధానమైన, అత్యావశ్యక కర్తవ్యాలలో ఒకటి"ని కేంద్ర కమిటీ పేర్కొన్నది

"కాలయాపనలేకుండా, ఈ సంవత్సరంలోనే ప్రజల అవసరాలను మరింత పూర్తిగా తీర్చడానికి వ్యవసాయోత్పత్తిని బాగా పెంచడం చాలా అవసరమ"ని కేంద్ర కమిటీ పేర్కొన్నది.

సోవియట్‌లో వ్యవసాయం చాలా అభివృద్ధి పొందిందనీ, అయినా సోవియట్ వ్యవసాయంలో ఉన్న గొప్ప అవకాశాలకు అణుమాత్రంగా ఈ అభివృద్ధి లేదనీ విమర్శించింది.

సోవియట్ దేశంలోని మండలాల్లోనూ, ప్రాంతాల్లోనూ, పబ్లిక్కులలోనూ వ్యవసాయ నిర్వహణకు ఉత్పత్తి డైరెక్టరేట్‌లను ఏర్పరిచేందుకు నిర్ణయం జరిగిందనికూడా 'టాస్' తెలిపింది.

రిపబ్లిక్, ప్రాంతీయ, కమ్యూనిస్టు పార్టీ కేంద్రకమిటీల ప్రథమ కార్యదర్శులు ఈ డైరెక్టరేట్‌లకు అధిపతులుగా ఉంటారు

శ్రీ కాళేశ్వరరావు మృతికి సంతాపం

విజయవాడ, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ కాసనసభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి మరణానికి గాఢసంతాపం ప్రకటిస్తూ విజయవాడ చింతపండు వర్తకులసంఘ సమావేశంలో తీర్మానించారు.

వ్యవసాయోత్పత్తి ప్రాధాన్యత

ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 10

వ్యవసాయ ఉత్పత్తిని అధికంచేయడంకంటె, ఉక్కుఫ్యాక్టరీలను ప్రారంభించడం, వాటిని సమర్థవంతంగా నడపడమే శ్రేయస్కరమని ప్లానింగ్ కమిషన్ మాజీ ఉపాధ్యక్షుడు శ్రీ వి టి కృష్ణమాచారి నేడిక్కడఅప్లయిడ్ ఎకానమిక్ రీసెర్చి జాతీయ సమితి వార్షికోత్సవాలసందర్భంలోఅన్నారు

తీయ ప్రణాళికలో ప్రతి, నూనె వితులు మున్నగు వ్యవసాయ ఉత్పత్తికి సంబంధించిన కొన్ని రంగాలలో లక్ష్యాలను సాధించలేక పోయామంటే, ముఖ్యంగా భారత ఆర్థిక వ్యవస్థపై ఇప్పుడు ఏర్పడిన సాధక బాధకాలే ఇందుకు కారణమన్నారు.

భారతదేశం ద్వితీయ ప్రణాళికలో ఆహారోత్పత్తి లక్ష్యాన్ని చాలావరకు సాధించినప్పటికీ, ద్వితీయ ప్రణాళికాకాలంలో గత సంవత్సరం 35 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను విదేశాల నుండి దిగుమతి చేసుకోవలసి వచ్చిందన్నారు. తగిన్ని నిల్వలు ఉన్నప్పటికీ, ధరలను తగుసాయిలో ఉంచలేకపోయినట్లు అనుభవంలో మనుజావు అయిందని చెప్పారు

తృతీయ ప్రణాళికలో వ్యవసాయ ఉత్పత్తిని అధికం చేయవలసిన అవసరాన్ని సూరి శ్రీ కృష్ణమాచారి నొక్కి వక్కాణించారు. స్వాతంత్ర్య సాధనానంతరం భారతదేశం ఆహారధాన్యాల దిగుమతికి, ప్రతి దిగుమతికి దాదాపు 1900 కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు.

డి. యమ్. కె. వేర్పాటు ధోరణి

శ్రీ లాల్‌బహదూర్‌శా

పూర్తి నిరాయుధీకరణే యుద్ధనివారణకుమార్గం

జెనీవాలో 18 రాజ్యాల సభకు వచ్చిన సోవియట్ విదేశాంగమంత్రి గ్రోమికోఉద్ఘాటన

జెనీవా, మార్చి 10

మానవ సమాజాన్నుండి యుద్ధాలను శాశ్వతంగా స్వస్తి చెప్పడానికి, నుస్థిర శాంతిని నెలకొల్పడానికి సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణ ఒక్కటే మార్గమని నేడిక్కడకువచ్చిన సోవియట్ విదేశాంగ మంత్రి ఆండ్రే గ్రోమికో స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేడు ప్రతి ఒక్కరూ గుర్తించుతున్నారని. అందుచే దీనిని సాధించడానికి ప్రజాశక్తులన్నింటిని ఎట్టి జాప్యం లేకుండా సమీకరించాలని గ్రోమికో అన్నారు.

ఇక్కడ జరుగనున్న 18 రాజ్యాల నిరాయుధీకరణ కమిటీ సమావేశంలో పాల్గొనడానికి గ్రోమికో నేడు మాస్కోనుండి విమానంపై ఇక్కడకు వచ్చారు. ఈ సమావేశానికి ముందు పోలియట్, అమెరికా, బ్రిటన్ విదేశాంగమంత్రులు సమావేశం జరుగుతుంది. ఆండ్రే గ్రోమికో ఇక్కడకు రాగానే ఇంకా ఇలా అన్నారు:

"నిరాయుధీకరణ సంప్రతింపులలో సత్ఫలితాలుసాధించడానికి సోవియట్ ప్రతినిధివర్గం బలమైన యత్నాలుచేస్తుంది. ఈ పథంలో పాల్గొనే అన్ని దేశాలు కూడా ఈ సమస్యను పరిష్కరించడంలో గల తమ బాధ్యతను గుర్తెరిగి ఉంటాయనే నేను భావిస్తున్నాను. తీవ్ర ప్రపంచ మానవకోటి ఇంతకన్న ఎప్పుడూ ఎదుర్కోనంతటి అత్యంత ముఖ్యమైన సమస్యగా ఎందుకాయని భావిస్తున్నాను.

ఇక ఎటువంటి కాలహరణం లేకుండా ఈ ఆయుధాలపిచ్చ ఇంకా పెద్దు పెరగకుండా ఆపుకోడానికి ప్రజల శక్తియంతనూ సమీకరించాలి. ప్రపంచ ప్రజలకు అణు, రకెట్ యుద్ధ ప్రమాదాన్ని ఇక లేకుండా చేయాలి.

ప్రస్తుత పరిస్థితులలో సంపూర్ణ, సార్వత్రిక నిరాయుధీకరణ ఒక్కటే సమాజజీవనం నుండి యుద్ధాలను శాశ్వతంగా వేయగల్గుతుందని అడుక్కటే అందుకు మార్గమని ప్రతి ఒక్కరూ గుర్తించుతున్నారు."

జెనీవాకు డీన్‌రస్క్ పయనం

వాషింగ్టన్, మార్చి 10

అమెరికా విదేశాంగమంత్రి డీన్ రస్క్ జెనీవాలోజరుగనున్న నిరాయుధీకరణ చర్చలలో పాల్గొనడానికి నేడిక్కడ నుండి ఐదులకోట్ వెళ్ళారు. ప్రస్తుత ఉద్రిక్తతను తగ్గించడానికి ఆయుధాల పోటీని తొలగించడానికి తాము చేయవలసినదంతా చేస్తామని డీన్‌రస్క్ అన్నారు.

చెర్లిన్ సమస్యపై మీరు కొత్త ప్రతిపాదనలు చేస్తారా? అన్న ప్రశ్నకు సోవియట్ విదేశాంగమంత్రి సంప్రదింపుల తరువాతే మేము ఆసే విషయాలను గురించి మాట్లాడుతాం: చూస్తాని రస్క్ సమాధానం యిచ్చారు.

జెనీవాలో రేపు రాత్రి రష్యా, బ్రిటన్, విదేశాంగ మంత్రులతో డీన్ రస్క్ విందు సంభాషణలకు హాజరవుతారు రేపటి సమావేశాలలో పశ్చిమరాష్ట్రాల మంత్రితో చెర్లిన్ సమస్యపై సంభాషణలు జరుపుతారు.

నిరాయుధీకరణకు శాయశక్తులా కృషి చేస్తాం

ప్రధాని క్రుశ్చేవ్ ఉద్ఘాటన

మాస్కో, మార్చి 10

"సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణకోసం, అణుపరీక్షల నిషేధం కోసం సోవియట్ రష్యా తన శాయశక్తులా ఇదివరకే కృషి చేసింది. ఇక ముందుకూడా చేస్తుంది" అని సోవియట్ ప్రధాని క్రుశ్చేవ్ నేడు జపాన్ రాయబారి హిసిషుబాలియస్ దాకు తెలియజేశారు.

అణుపరీక్షల నిషేధం ఒప్పందం కుదుర్చుకోడానికి అన్ని యత్నాలు చేయవలసిందిగా జపాను ప్రధాని ఇకెడా వారిని ఉత్తరాన్ని ప్రధాని క్రుశ్చేవ్ తన స్వహస్తంతో అందజేయడానికి జపాన్ రాయబారి నేడు క్రెమిన్ భవనానికి వచ్చారు ప్రధాని క్రుశ్చేవ్ ఈ సందర్భంలో పైవిధంగా తెలిపారు

అమెరికా అణు పరీక్షలు కొనసాగించడానికి యే విధ నిర్ణయం అట్లు జపాన్ తన అసంతృప్తిని తెలిపిన విషయాన్ని జపాన్ ప్రధాని తిరుగు తిరిగిలో ఉదహరించారు.

అంతకుముందు సోవియట్ జరిపిన అణు పరీక్షలవలన, ఇప్పుడు అమెరికా జరిపే నిర్ణయించిన అణు పరీక్షలవలన జపాన్ ప్రజలకు కలుగుతున్న ప్రమాదం ఏర్పడిందని ఇకెడా పని చేస్తాయి. (వి. వి.)

కాంగ్రెసు అధ్యక్ష పదవికి సంజీవరెడ్డి రాజీనామా

న్యూఢిల్లీ, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి కాబోతున్న శ్రీ నీలం సంజీవరెడ్డి కాంగ్రెసు అధ్యక్షపదవికి నేడు రాజీనామా దాఖలు చేశారని నేడిక్కడ కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి ప్రకటించారు.

అయితే ఎ.ఐ.సి.సి. కొత్త అధ్యక్షుడు ఎన్నుకోబడేంతవరకూ శ్రీ సంజీవరెడ్డే కాంగ్రెసు అధ్యక్షుని బాధ్యతలను నిర్వహిస్తూ వుంటారు. ఎ.ఐ.సి.సి. సమావేశం వచ్చే నెలలో గాని, మేలో గాని జరుగుతుంది

శ్రీ సంజీవరెడ్డి తన రాజీనామా పత్రాన్ని కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సాహ్ని తోటి పార్లమెంటరీ బోర్డు సమావేశంలో అందజేశారు

ఈ నెల పార్లమెంటరీ బోర్డు సమావేశంలో కూడా కొత్త కాంగ్రెసు అధ్యక్షుణ్ణి గురించి చర్చ రాలేదు. అయితే ముఖ్యులు ఇష్టాగోష్ఠిగా ఈ సమస్యను గురించి సంప్రతించుకొన్నట్లు తెలుస్తోంది.

శ్రీ సంజీవరెడ్డి రేపు హైదరాబాద్ వెళ్ళి 12 వ తేదీన ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేస్తారు ఆయన మరల మార్చి 21 వ తేదీన తిరిగి ఢిల్లీకివస్తారు.

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం ఏప్రిల్ 14 వ తేదీన జరుగుతుంది

తాత్కాలిక స్పీకర్‌గా శ్రీ భానోజీరావు

హైదరాబాద్, మార్చి 10

నూతన ఆంధ్రప్రదేశ్ శాసనసభ మార్చి 19 వ తేదీ సోమవారం సదయం 8-30 గంటలకు సమావేశమవుతుంది.

శ్రీ అంకితం వెంకట భానోజీరావు తాత్కాలిక స్పీకర్‌గా వ్యవహరించి నూతన సభ్యులకు ప్రమాణస్వీకారం చేయిస్తారు.

మణిపూర్ ఎన్నికల ఫలితాలు

ఇంఫాల్, మార్చి 10

మణిపూర్ కేంద్ర పాలిత రాష్ట్రానికి సంబంధించిన ఎన్నికల ఫలితాలు యిప్పటికిప్పుడే వెలువడుతున్నాయి ప్రొవిజనల్ స్థానాలు మొత్తం 30 లోనూ ఇప్పటికి 22 స్థానాలకు ఫలితాలు వెలువడ్డాయి

కాంగ్రెసుకు 12, సోషలిస్టులకు 6 ఇండిపెండెంట్లకు 4 స్థానాలు వచ్చాయి.

ఫ్రెంచి ఫాసిస్టు సంస్థ ఘాతుక చర్యలు

శాంతి మహాసభ జరిగేభవనం యెదుట

టైమ్‌బాంబు ప్రయోగం: ముగ్గురి ఘోరమరణం

పారిస్ మార్చి 10

పారిస్ నగర ఆగ్నేయ భాగంలో నేడు ఒక టైమ్‌బాంబు ప్రేలి ఇద్దరు పోలీసులు, ఒక బాటసారి ఘోరమరణం పాలయ్యారు. అనేకమంది గాయపడారు ఫ్రెంచి మితవాద ఫాసిస్టు సంస్థ జరిపిన ఘాతుకచర్యగా దీనిని భావించుతున్నారు. నేడు శాంతి సమితి ఆధ్వర్యాన సభి జరుగనున్న భవనం ఎదుట ఒక కారు ఉండగా అందులో ఈ ఫాసిస్టు సంస్థకు చెందిన వారు ఈ టైమ్‌బాంబును పెట్టారు

శాంతిపథకు హాజరవడానికి వచ్చిన వారిని దండించడానికే ఈ బాంబు ఉద్దేశించబడింది. సభి ప్రారంభం కావడానికి ఒక గంటముందుగా ఈబాంబు పేలింది. బాంబు పేలుడువల్ల మట్టుపట్ల భవనాలకు విపరీతమైన నష్టం కల్గింది

చనిపోయిన పోలీసులు ఇద్దరిలో ఒకరు శాంతిమహాసభి భవనం దగ్గర కాపలా ఉన్నవారు రెండవ పోలీసు అక్కడకు సమీపంలోఉన్న పోస్టాఫీసు వద్ద కాపలా ఉన్నారు

పేలుడువల్ల పోస్టాఫీసు పూర్తిగా ధ్వంసం అయిపోయింది. బాంబు ప్రేలిన కారు నామరూపాలు లేకుండా పోయింది. ఈ కారు ఇంజను ఎగిరి 80 అడుగుల దూరంలో ఉన్న మరో కారు టాపుపై పడ్డారు

ఆ ప్రాంతంలోఉన్న మరో యిద్దరు పోలీసులు కూడా తీవ్రంగా గాయపడ్డారు ప్రమాద స్థితిలో వీరిని ఆస్పత్రికి తీసుకొని వెళ్ళారు.

శాంతి సమితి ప్రకటన

టైమ్ బాంబు పేలుడు సంఘటనపై ఫ్రెంచి జాతీయ శాంతి సమితి ఒక ప్రకటన చేస్తూ, ఇదినిషేధించబడిన రహస్య సైనిక సంస్థ(ఓ.ఎ.ఎస్) ఘాతుక కృత్యంగా పేర్కొంది. శాంతి సమితి సభి జరగకుండా చేయడానికే ఈ బాంబు ప్రయోగం జరిపినట్టు తెలియజేసింది.

ఈ శాంతిమహాసభలో ఆల్జీరియా శాంతి, ఓ.ఎ.ఎస్ సంస్థ వ్యతిరేక పోరాటం అన్నవి ప్రధాన చర్చనీయాంశాలుగా ఉన్నాయి

ఆల్జీరియాలోను, ఫ్రాన్స్‌లోను యుద్ధోన్మాదులు, ఫాసిస్టు అభివృద్ధి నిరోధక శక్తులు తమ హింసాత్మకత్వాలను యెక్కువ చేస్తున్నాయనీ, ఫ్రాన్స్ - ఆల్జీరియాలమధ్య శాంతి ఒప్పందం కుదుర్చుకోడానికి యెక్కువ అవకాశాలు ఉండడమే దీనికి కారణమనీ శాంతి సమితి తెలిపింది

ఈ దాడికి కారకులైన వారిని వెతికి పట్టుకొని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలని డిమాండు చేసింది

ఈలోగా, రేపు జరుపనుద్దేశించిన శాంతిసమితి సమావేశాన్ని, "శాంతి కోసం, ప్రజలకోసం"తప్పక జరుపుతామనీ అంగుళం తగ్గు సమ్మాలేదు చేస్తున్నామనీ తెలియజేసింది.

ఈ బాంబుపేలుడులో శాంతి సమితిసభి నిర్వహణకు చెందిన పలువురు గాయపడ్డారు

ఫాసిస్టు హంతకులను కాల్చి చంపండి

"రహస్య సైనిక సంస్థ హంతకులను కాల్చి చంపండి!" అని నేడు పారిస్ ఆగ్నేయ భాగంలో టైమ్‌బాంబు ప్రేలి 10 మంది ప్రజలు ఆగ్రహావేశంతో ప్రదర్శనలు జరిపారు ఈ ఘోర సంఘటన జరిగిన వెంటనే అక్కడకు వేలాది ప్రజలు గుంపులు గుంపులుగా చేరారు పోలీసులు ఈజనసమూహాలను నిరోధించడానికి ఎన్ని బస్సులు తీసుకొని వచ్చినా లేదు. ఎటువంటి సంఘటనలు జరగలేదు ఫ్రెంచి ఫాసిస్టుల ఘాతుకచర్యను తీవ్రంగా నిరసిస్తూ వేలాది ప్రజలు నినాదాలు యిచ్చారు బాంబు ప్రేలిన ప్రదేశానికి దగ్గరలోవున్న పార్కువద్ద ప్రజలు గుమిగూడారు. కొంతమంది వక్తలు ఈ ఘాతుకచర్యను ఖండించుతూ మాట్లాడారు. ఆ తరువాత వారు బాంబు ప్రేలిన ప్రదేశానికి పూర్తిగింపుగా వచ్చారు చనిపోయిన వారి స్మృతికి ఒక నిముషం మౌనంగా ఉండి శ్రద్ధాంజలి సమర్పించారు.

ఆంధ్ర మంత్రివర్గ నిర్మాణ సమస్యలు

డిప్యూటీ మంత్రులను నియమించ పచ్చునని ఊహాగానం

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్ర కాంగ్రెసు పార్టీ నాయకుడు శ్రీ నీలం సంజీవరెడ్డి రేపు ఢిల్లీనుండి హైదరాబాదుకు రాబోతున్నారు.

12 వ తేదీ ఉదయం 11 గంటలకు నూతన ఆంధ్ర మంత్రివర్గం ప్రమాణస్వీకారంచేయబోతున్నది.

మంత్రివర్గంలో ఎంత మంది సభ్యులుంటారో ఇంకా ఊహాగానం సాగుతూనే వుంది

శ్రీ సంజీవరెడ్డి ఇప్పటికి తిరిగివచ్చిన తరువాతనే మిత్రులతో తుది సంప్రతింపులు జరిపి మంత్రివర్గ నిర్మాణంపై ఒక నిర్ణయానికి వస్తారు.

కొంతమంది డిప్యూటీ మంత్రులను నియమించవచ్చునని ఊహాగానం సాగుతోంది. నిందట ముగురినేనీ, ఆ తరువాత దానిని అయిదుకు పెంచుతారని అంటున్నారు డిప్యూటీ మంత్రుల విషయంలో ఆలపాటి వెంకట్రామయ్య రేగం అల్లూరి బాబీనీడు, సలగాలరెడ్డి, హనుమగ్రీవాచారి, మరికొంతమంది పేర్లు వినబడుతున్నాయి.

అన్ని రాష్ట్రాల్లోనూ విశాల ప్రాతిపదికపై మంత్రివర్గాలను నిర్మించాలన్న పార్లమెంటరీబోర్డు నిర్ణయానుసారం ఆంధ్రలోకూడా వివిధ గ్రూపుల వారికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వుండజూచునని అంటున్నారు. (వి. వి.)

రాజస్థాన్ నూతన మంత్రివర్గ నిర్మాణం

8 మంది మంత్రులు, 8 మంది డిప్యూటీ మంత్రులతోసహా

జయపూర్, మార్చి 10

శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా రాజస్థాన్ నూతన మంత్రివర్గంలో ఎనిమిదిమంది మంత్రులూ, ఎనిమిదిమంది డిప్యూటీమంత్రులూ వున్నారు.

మంత్రులలో అయిదుగురు పాత మంత్రివర్గంలో వున్నవారే.

శ్రీ సుఖాడియా ప్రతిపక్షనాయకుడిగా నేడు మాట్లాడుతూ, కొంతకాలం జరిగిన తరువాత మంత్రివర్గం విస్తరించబడగలదన్నారు మరికొన్ని ప్రాంతాలకు కూడా మంత్రివర్గంలో ప్రాతినిధ్యం యివ్వవలసి వుంటుందన్నారు

మధ్యప్రదేశ్ కాంగ్రెస్ నాయకుల ఢిల్లీ యాత్ర

న్యూఢిల్లీ, మార్చి 10

మధ్యప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణ సమయమై కేంద్ర కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంతో చర్చలు జరిపేందుకు నూతనంగా మధ్యప్రదేశ్ కాంగ్రెస్ శాసనసభాపార్టీ నాయకుడుగా ఎన్నికైన శ్రీ మండోయి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ దీక్షిత్‌లాలు నేడిక్కడికి వచ్చారు. మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ నిర్విరామ ప్రభుత్వాన్ని ఏర్పరచగలదనే తాను నమ్మకమున్నదని మండోయి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కొంతమంది ఇండిపెండెంట్లు చేరవచ్చునని ఆయన అన్నారు.

పాంబన్, మార్చి 10

గోవాలో పూర్వపు గవర్నర్ జనరల్‌కు సెక్రటరీగావున్న కొలాలో తనను పోర్చుగీసుకు వెళ్లిపోయేందుకు అధికారులను అనుమతి కోరినట్లు తెలుస్తున్నది.

కేరళలో పి.యస్.పి. తిరుగుబాటుదార్లు

కాంగ్రెసులోచేరడానికినిర్ణయం

త్రివేండ్రం, మార్చి 10

కేరళరాష్ట్రంలోని శ్రీ బి.సి. పట్టేస్ నాయకత్వాన పి.ఎస్.పి. తిరుగుబాటు దార్ల గ్రూపు తమ సంస్థను రద్దుచేసుకొని కాంగ్రెసులో చేరడానికి నిశ్చయించుకొన్నారు.

కాంగ్రెసుకూడా పోటీ లేకుండా అంగీకరించింది గాబట్టి యిక ప్రత్యేకంగా పోటీలిచ్చుపార్టీ వుండవలసిన అవసరం లేదనే అభిప్రాయానికి వచ్చామని శ్రీ పట్టేస్ ప్రకటించారు.

కాళిదాస్ ఉత్సవాల కమిటీ

ఆంధ్రుని ఎన్నిక

హైదరాబాద్, మార్చి 10

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సంస్కృతి భాషాప్రత్యేకాధికారి శ్రీ కప్పగంతు లక్ష్మణశాస్త్రి అఖిలభారత కాళిదాస్ ఉత్సవాల కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు ఈ కమిటీ కార్యాలయం మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీలో వుంటుంది.

కమిటీలో ఏర్పడిన రెండు ఖాళీ స్థానాల్లో ఒకదానికి శ్రీ లక్ష్మణశాస్త్రి గారు, మరొకదానికి డాక్టర్ సంపూర్ణానంద యెన్నుకోబడ్డారు.

క్యూబాఫిర్యాదుపై భద్రతాసంఘ సమావేశం

వికాస, మార్చి 10

క్యూబా - అమెరికా సంబంధాల విషయమై క్యూబా ఫిర్యాదును గూర్చి చర్చించడానికి నేడు భద్రతామండలి సమావేశం జరుగనున్నదని సోవియట్ యిక్కడ ప్రకటన కలుపబడింది క్యూబాను బహిష్కరించాలని కోరి నిలో దక్షిణ అమెరికా రాష్ట్రాల సంస్థ సమావేశం తీసుకున్న నిర్ణయం ఎంతవరకు సబబైనదో ప్రపంచ న్యాయసమాజం అభిప్రాయాన్ని కోరి పర్చాలని క్యూబా ప్రతినిధి డాక్టర్ మారియో గార్సియా కోరారు

గుజరాత్ మంత్రివర్గ సభ్యులందరికంటే చిన్న వయస్సు కలవాడు శ్రీ భాగూభాయ్ పాండ్యా.

సింహళంలో బ్రిటిష్ స్థావరాలకు స్వస్తి

కొలంబో మార్చి 10

సింహళంలో ఇంకా మిగిలివున్నదిగా వుండిపోయిన బ్రిటిష్ సైనికులు నేడు నిరమించడంతో ఆదేశంలో బ్రిటిష్ సైనిక స్థావరాలకు పూర్తిగా స్వస్తి జరిగింది. సింహళ భూభాగంపై బ్రిటిష్ సైనిక స్థావరాలను పూర్తిగా తొలగించివేయాలని 1957 లో ఉభయ దేశాల మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ఈ కార్యక్రమం జరుగుతున్నది.

ఇక్కడకు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న కెలనీలోని బ్రిటిష్ వాయుస్థావరం రేడియో కేంద్రంలోని సైనికులు, అధికారులు ఈ కట్టడపట్టి దళంలో ఉన్నారు

రెండవ ప్రపంచ యుద్ధానంతరం బ్రిటిష్ సింహళద్వీపంలో త్రింకోమలీ వద్ద నావికాకేంద్రాన్ని, కటునాయకే వద్ద విమాన కేంద్రాన్ని, కెలనీ రావద్ద నావికా రేడియో కేంద్రాన్ని నిలిపి వుంచింది.

బండారునాయకే జీవించి ఉండగా ఈ రెండు స్థావరాలను ఎత్తివేయవలసిందిగా బ్రిటిష్‌వారికి తెలిపారు. ఫలితంగా బ్రిటిష్ మార్షల్‌లకు ఈ స్థావరాలనుతరలించడానికి ప్రారంభించింది మార్షలులను పరిపాలిస్తున్న సుల్లాన్‌తో అక్కడ ఈ స్థావరాలను నెలకొల్పడానికి ఒప్పందం కుదుర్చుకొంది.

సినిమా తారల చూడవచ్చిన ప్రజలపై పేముబెత్తం దెబ్బలు

మద్రాసులో

మద్రాసు, మార్చి 10

రేపు మదరాసులో స్థానిక ఆస్పత్రి మహాయోగార్థం జరగబోయే సినిమాతారల క్రికెట్ ఆటలో పాల్గొనవున్న సినిమా తారలు బొంబాయినుంచి ఇక్కడికి వచ్చినప్పుడు విమానాశ్రయంవద్ద గుమిగూడిన జనాన్ని చెదరగొట్టి తారలకు దారియిచ్చేందుకు పోలీసులు పేము బెత్తాలను ఉపయోగించవలసి వచ్చింది ఎవరికీ గాయాలు తగిలినట్లు లేదు.

క్రికెట్ ఆట రాజమహేంద్రవరానికి మాత్రం జరుగుతుంది.

రాష్ట్ర ముఖ్యమంత్రుల మంతనాలు

న్యూఢిల్లీ, మార్చి 10

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణానికి సంబంధించిన సమస్యలపై ఆ రాష్ట్ర కాంగ్రెసు నాయకులతో నేడు ఉదయంనుండి సాయంత్రం వరకూ కాంగ్రెసు అధిష్ఠానవర్గ సభ్యులు మంతనాలు సాగించుతున్నారు

ఒక వర్గానికి ముఖ్యమంత్రి శ్రీ సి.బి. గుప్తా, రెండోవర్గానికి కమలాపతి త్రిపాఠీ ఈ మంతనాల్లో పాల్గొంటున్నారు

శ్రీ నెహ్రూ, ఇందిరా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, ఆర్.కె.పటేల్, గార్లను యం.పి నాయకులు అనేక సార్లు కలుసుకొని మాట్లాడారు.

ఇది యిలా వుండగా బీహార్ ముఖ్యమంత్రి పండిత బిరూ నేటిరాత్రి ప్రధాని నెహ్రూను, లాల్ బహదూర్ శాస్త్రిని కలుసుకొని తన నూతన మంత్రివర్గ నిర్మాణానికి సంబంధించిన సమస్యలను చర్చించారు.

పంజాబు ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్ అధిష్ఠానవర్గ సభ్యులతో సంప్రతింపులు పూర్తిచేసుకొని నేటిరాత్రి యిక్కడినుండి చండీఘర్‌కు బయలుదేరి వెళ్ళారు.

సోమవారంనాడు ఆయన తన నూతన మంత్రివర్గ సభ్యుల పేర్లను ప్రకటించుతారు

మధ్యప్రదేశ్ నాయకుడు శ్రీ బి.ఎ. మండ్లోయ నేడు తన నూతనమంత్రివర్గ నిర్మాణ సమస్యలను గురించి నెహ్రూ, శాస్త్రి, తదితర ముఖ్యులతో సంప్రతించారు.

మార్చి 12 వ తేదీన నూతన మంత్రివర్గంపదవీ స్వీకారం చేయవలసివుంది.

ఎక్కడ తెలుస్తున్న నమ్మకమైన సమాచారాన్నిబట్టి మధ్యప్రదేశ్ నూతన మంత్రివర్గంలో 11 మంది మంత్రులు, అంతే మంది ఉపమంత్రులు వుంటారు పాత మంత్రులు అంతా దాదాపు వుండగలరంటున్నారు.

అస్సాం, మైసూరు నాయకులు ఢిల్లీకి పయనమై వస్తున్నారని ఇక్కడికి వార్తలందాయి.

స్పష్టమైన ప్రజాతీర్పుదృష్ట్యా ప్రస్తుత కేరళ శాసనసభ రద్దు చేయాలి: రివల్యూషనరీ సోషలిస్టు పార్టీ తీర్మానం

క్విలన్, మార్చి 10

ఇటీవల జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు ప్రస్తుత మిశ్రమ మంత్రివర్గానికి వ్యతిరేకంగా స్పష్టమయిన తీర్పు నిచ్చాయి గాబట్టి ప్రస్తుత కేరళ శాసనసభను రద్దుచేసి తిరిగి యెన్నికలు జరపాలనే విషయమై ప్రజాభిప్రాయాన్ని సమీకరించడానికి రాష్ట్రవ్యాప్తి ఆందోళనను ప్రారంభించాలని రివల్యూషనరీ సోషలిస్టుపార్టి రాష్ట్రకార్యదర్శివర్గం తీర్మానించింది.

కమ్యూనిస్టు తీర్మానంలో పునరుద్ఘాటించింది.

గత బుధవారంనాడు పార్టీ కార్యదర్శివర్గం సమావేశమై చేసిన తీర్మానాన్ని నేడు పత్రికలకు విడుదలచేశారు.

రాష్ట్రవ్యాప్తి ఆందోళనను ప్రారంభించే విషయమై కమ్యూనిస్టుపార్టితోనూ యితర అభ్యుదయ గ్రూపులతోనూ సంప్రతింపులు జరపాలని పార్టి కార్యదర్శివర్గం తీర్మానించింది.

వేలం ప్రకటన

గుంటూరుజిల్లా వినుకొండ గ్రామపంచాయతీ కార్యనిర్వాహక అధికారి గారికి గాని వారివల్ల అధికారము పొందినవారి వల్ల గాని యీక్రింది పెద్యూలలో దూలుబడిన వాటికి ది 19-3-62 వ తేదీ సాయం. 3-0 లకు సదరు పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగంగా వేలము వేయబడును. ఆఫీసు పనిచేయు వేళలయందు వేలం వివరములు యితర వివరములు తెలుసుకొనవచ్చును. పాటదార్లు సార్టిఫికేటును గ్రామాధికారి వద్దనుండి దాఖలు చేసుకోవలయును.

వివరములు	ధరావత్తు
1. కూరగాయల మార్కెట్టు రుసుము వసూలుచేయుహక్కు.	రు. 100
2. బండ్లస్టాండు రుసుము వసూలుచేసుకొను హక్కు	100
3 బస్సుస్టాండు రుసుములు వసూలుచేయు హక్కు	100
4. కిరాయి దుకాణములో రుసుములు వసూలుచేయు హక్కు	50
5. మార్కెట్టుగదులు (8) అద్దెకుండు హక్కు.	50
6 పంచాయతీ ఆఫీసు పరిసరములలోని చింతచెట్లు (సుమారు 20	200
7. కంపోస్టు సుమారు 400 టన్నులు	50

ఎ. రామేశ్వరరావు,
కార్యనిర్వాహక అధికారి, వినుకొండ, 9-3-62.

కుష్ఠువులడాక్టరుగారిరాక!!!

మా డాక్టరుగారగు
వైద్యశ్రీగంధే
రఘురామగుప్తగారు

యీ క్రింద వివరింపబడిన విధముగా పర్యటించెదరు

13-3-62 మంగళవారము
14-3-62 బుధవారము
రూం నెం 1 మోహన్ లాడ్జి (బస్ స్టాండులో), విజయవాడ

15-3-62 గురువారము
డాక్టర్ ఆర్. గోపినాథ్‌గారింటిలో 28, కంగూడ్రి ముంబయి వీధి (మార్కెట్ కు ఎదురుగా), తిరుపతి

17-3-62 శనివారము
18-3-62 ఆదివారము
రూం నెం 21 గోకులమ్ బృందావన్ హోటల్ నెల్లూరు

20-3-62 మంగళవారము
21-3-62 బుధవారము
మోడరన్ హిందూ హోటల్ రూం నెం 8, పార్కురోడ్ విజయవాడ-1.

23-3-62 శుక్రవారము. 24-3-62 శనివారము
శ్రీ రాధాకృష్ణలాడింగ్ హోమ్ కి యస్ కి రోడ్ ఏలూరు
26-3-62 సోమవారము, 27-3-62 మంగళవారము
హనుమాన్ టాకీస్ రాజమండ్రి.
29-3-62 గురువారము
మాడున్ 65 (కలా మునన్5 కోయిల ఎదురుగా), విజయనగరం
31-3-62 శనివారము
కె.వి.వి. శెట్టిగారి సత్రం (రైల్వేస్టేషన్ సమీపములో), శ్రీకాకుళం
2-4-62 సోమవారము
సమయసుంకుల సోమరాజుగారి సత్రం, తణుకు.
6-4-62 శుక్రవారము, 7-4-62 శనివారము
రూం నెం 17, శంకర్ షేర్ హోటల్ అప్పర్ గ్రౌండ్ (గోలీగూడ రిమన్ దగ్గర), హైదరాబాద్.
9-4-62 సోమవారము
రూం నెం 5 యూనిక్ లాడింగ్ హనుమకొండ వరంగల్.
11-4-62 బుధవారము
సి. కె. బిల్డింగ్స్ ధర్మశాల రైల్వేస్టేషన్‌వద్ద రాయదుర్గం
14-4-62 శనివారము
రాయల్ రిఫ్రెషింగ్ రూమ్స్, అనంతపురం.

కుష్ఠు, బొల్లి, మేహమద్దులు, మేహ పొడలు మేహ గ్రంధులు నపుంసకత్వము, నిడివాయువు బోదకాళ్ళు, నీళ్ళు, మూర్ఛ, హిస్టీరియా ఉబ్బసము, టి.బి. డియాబెటిస్(మధుమేహవ్యాధి). సుఖవ్యాధులు క్యాన్సర్ సమస్త మొండి వ్యాధులకు సలహాలు, ఔషధములు యివ్వబడును. కేసు లాగులు కోరికపై ఉచితముగా పంపబడును

డాక్టరుగారితో సంప్రతించుటకు రుసుము రు. 5-00 లు, పాత రోగులకు సలహా ఉచితము.

గమనిక: డాక్టరుగారి వెంట ఔషధములుండును. ఔషధములు తినికొనగోరువారు డాక్టరుగారికి పూర్తిమొత్తము చెల్లించి తీసుకొనవచ్చును ఔషధములకు అర్హతచెప్పువారు డాక్టరుగారికి కనిపిస్తే రూ. 20 లు అధ్యాన్నుగా చెల్లించిన మిగతా పైకమునకు ఔషధములు కంపెనీ నుండి వి.పి.గా పంపబడును

మార్కాపురం, కర్నూలుజిల్లా
తేదీ: 22.

ఇట్లు,
మేనేజరు,
అమరజ్యోతి ప్రొడక్ట్స్
గ్రామ్స్: కెమ్సిన్

వెలువడింది!

సందేశం

(మార్చి సంచిక)

ఇందులో

ఆంధ్రప్రదేశ్‌లో జనరల్ ఎన్నికల ఫలితాలు

మార్క్సిజం, జాతుల సమస్య: స్టాలిన్

శాంతియుత సహజీవనం: ఎన్. ఇనోకెంట్సేవ్

శాంతి రక్షణకు మార్గం: లియోనో చెంగ్-షీ

మానవుడూ, అతని భవిష్యత్తు: అంతర్జాతీయ గోష్ఠి

వెల: 0-50

మేనేజరు, సందేశం

బకింగ్‌హాంపేట — విజయవాడ-3

'పెద్ద కంపెనీల చేతనే పుగాకు కొనిపించాలి'

బాపట్ల తాలూకా పుగాకు రైతుమహాసభ విజ్ఞప్తి

పర్చూరు, మార్చి 10

ఈ సంవత్సరం పెద్ద కంపెనీలచే పుగాకు కొనుగోలు జరిగేటట్లు చూడాలని, ఆ విధంగా రైతాంగాన్ని ఆర్థిక బాధలనుండి తప్పించాలని ప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 27 వ తేదీ ఇక్కడ బాపట్ల తాలూకా పుగాకు రైతుమహాసభలో తీర్మానించారు.

పర్చూరు, కారుమాను ఫిర్కాలలోని పుగాకును వి. యల్. టి. డి మొదలగు పెద్ద కంపెనీలు కొనక నిరాకరిస్తున్నాయి.

రైతాంగం దీర్ఘకాలంగా ఆందోళన చేస్తున్న దిగుబడి ధరల నిర్మాణానికి ప్రభుత్వం పూనుకోవాలని, డబ్బుకొరత కారణంగా ఈ లాభసాటి ప్రాకెకును ఆపరాదని యిందు కు కావాల్సిన పెట్టుబడి బ్యాంకులద్వారా అప్పు సేకరించాలని, పండ్లతోడా ను రైతాంగం చెల్లించటానికి సిద్ధంగా వుందని, అభివృద్ధి పన్నుమీద ఆ బాకీలను తీర్చవచ్చని వేరొక తీర్మానం చేశారు రాజకీయాలతో నిమిత్తం లేకుండా రైతాంగం యీ ప్రాకెకు కొరకై ఆందోళన సాగించాలని కోరారు.

శ్రీ నరహరిశెట్టి వెంకటస్వామి (ఎం ఎల్ ఏ) గారు కన్వీనరుగా పుగాకు విడుదలకై కృషి చేసేందుకు ఏడుగురితో ఒక కమిటీని ఎన్నుకున్నారు.

తాలూకా రైతుసంఘ అధ్యక్షులు శ్రీ నరహరిశెట్టి వెంకటస్వామి (ఎం ఎల్ ఏ) గారు మహాసభకు అధ్యక్షత వహించారు. 25 గ్రామములనుండి 800 మంది రైతులు వచ్చారు.

రాష్ట్ర రైతుసంఘ నాయకులు శ్రీ కొల్లా వెంకయ్య (ఎం పి) గారు పుగాకు మార్కెట్టులో జరుగుతున్న అన్యాయాలను వివరించారు ప్రభుత్వ బాధ్యతా రహిత విధానాన్ని విమర్శించారు. 30 సంవత్సరాలుగా కొంటున్న పుగాకును యీ సంవత్సరం నిరాకరించడ మంటే చాలా కొంటానికి వీలేని ఎత్తుతప్పే కాదన్నారు. ప్రభుత్వం సరియైన విధానాన్ని అనుసరించి భూమి పరీక్షలు చేయించి, పెద్దవ్యాపారుల దయాదాక్షిణ్యానికి వదలేపద్ధతిని నిరసించారు. రైతాంగం దీర్ఘకాలంగా ఆందోళనచేస్తున్న దగ్గుబాడు కాలువ కొరకు యింకా ఎక్కువగా కృషి చెయ్యాలని కోరారు

వివిధ గ్రామములనుండి వచ్చిన రైతులు తమ ఇబ్బందులను, పుగాకు అమ్మకంలో జరుగుతున్న అక్రమాలను వివరించారు రైతులపక్షాన కేవలం పుగాకు ప్రయోజనాలు వ్యాపారులపక్షాన, ఎల్. టి. డి మొదలగు సంస్థల పుగాకు చేస్తున్నారని, యిది రైతులకు చాలా నష్టమని చెప్పారు. శ్రీ ఎస్ వెంకటస్వామి (ఎం ఎల్. ఏ), శ్రీ పాటిబండ్ల రంగనాయకులు (ఎం ఎల్. ఏ.) గార్లు కూడ ప్రసంగించారు. శ్రీ కొమ్మినేని వెంకటేశ్వరరావు (ఎ ఎల్. ఏ) గారు కూడ సభకు హాజరయ్యారు.

పొలంలో దొరికిన ఖాళీ బాలట్ పెట్టె

బీహారు ఘటన

గయ, మార్చి 10

సరాయతారీ అనే గ్రామంలో పొలంలో ఒక ఖాళీ బాలట్ పెట్టె దొరికింది ఈ గ్రామం పెన్సాటీ నియోజకవర్గంలోనిది

గురుతా బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు దీనిని స్వాధీనపరచుకొన్నారు

ఇక్కడి రిటర్నింగ్ ఆఫీసరయిన శ్రీ సి సి గుప్తా గ్రామీణ శేతులతో ప్రసంగిస్తూ రెండు ఖాళీ బాలట్ పెట్టెలు కనబడడం లేదని చెప్పారు అంతేగాని, సరాయతారీలో పోలింగ్ కూ దీనికీ సంబంధం లేదన్నారు.

సెకండరీ విద్యా గ్రాంట్స్ కమిషన్

కేంద్ర విద్యామంత్రికి ఫెడరేషన్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 10

అఖిలభారత సెకండరీ టీచర్ల ఫెడరేషన్ తరపున ఒక ప్రతినిధివర్గం నేడు కేంద్ర విద్యామంత్రి డాక్టర్ కె. ఎల్. శ్రీమాలిని కలుసుకొని, సెకండరీ విద్యలో ఒకే విధమైన స్థాయిలను నెలకొల్పడానికి యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ పద్ధతిలో సెకండరీ విద్యా గ్రాంట్స్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు

అలాంటి కమిషన్ దేశమంతటా సెకండరీ స్కూళ్ళలోని టీచర్లకు, ఉద్యోగులకు కనీస మైన పే-స్కేళ్లు, సర్వీసు పరిస్థితులు ప్రవేశపెట్టాలని కోరారు.

బీహారు, ఉత్తరప్రదేశ్, పంజాబు ఢిల్లీ, మధ్యప్రదేశ్‌లలోని ఉపాధ్యాయులు తమ సర్వీసు నిబంధనలను యింకా బాగుపరచుకోవడం కోసం, అవి యితర రాష్ట్రాలలోని వారితో సమానంగా ఉండేట్లు చేసుకోవడం కోసం పోరాడుతున్నారని తెలిపారు. ఇది చాలా కోపగించదగిన పరిస్థితి అని, సెకండరీ విద్యా గ్రాంట్స్ కమిషన్ సహాయంతో దానికి వెంటనే స్వస్తి చెప్పించాలని కోరారు

ఉపాధ్యాయుల సర్వీసు భద్రత, వారికి కలిగియున్న సర్వీసు స్థితిగతులు త్రివిధ పోరాట్యాలపథకం, గ్రాట్యూటీ అమలుకు తగిన బిల్లు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు

విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పెట్టటానికి, విద్యార్థులకు హెల్త్ సర్వీసులు ఏర్పాటుచేయడానికి, రాష్ట్ర స్థాయిలోను, అఖిల భారత స్థాయిలోనూ యువజనోత్సవాలు జరపడానికి ఇంకా ఎక్కువ డబ్బు కేటాయించాలని కోరారు.

ఉపాధ్యాయ సంఘాల పాత్రను, అన్ని విద్యాసంస్థలలోను వాటి ప్రాతినిధ్యాన్ని పూర్తిగా గుర్తించాలని చెప్పారు.

నాగ ప్రభుత్వానికి ఇతోధిక అధికారాలు

షిల్లాంగ్, మార్చి 9

నాగాభూమిలోని "జాతీయ వ్యతిరేకశక్తులను" మరింత గట్టిగా ఎదుర్కొనడానికి నాగాభూమి ప్రభుత్వానికి ఇతోధిక అధికారాలివ్వాలని భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఇక్కడి తెలియవచ్చింది నాగా తిరుగుబాటు దారులపైన, వారి సానుభూతి పరులపైన గట్టి చర్యను తీసుకోవడానికి ఈ అధికారాలు ఉపయోగిస్తారు

ఈ అధికారాలు అధికారాలను దాటులు చేసిన వాడు తిరుగుబాటు దారుల సమస్యను ఎదుర్కొనడంలో నాగా ప్రభుత్వానికి కొన్నిలు బాటు కలుగుతుందని ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ హాళోమేపెకా అన్నారు తిరుగుబాటుదారుల కార్యకలాపాలు తగ్గుముఖం పట్టినప్పటికీ పబ్లిక్ వర్క్స్ శాఖ 200 మైళ్ళ పొడువు రోడ్లు నిర్మించగలిగిందనీ, తిరుగుబాటుదారుల చర్యలను అణచడానికి ఈ రోడ్లు తోడ్పడతాయని శ్రీ పెకా అన్నారు.

ముడి ఇనుము ఎగుమతులు

మద్రాసు, మార్చి 10

జపాన్, పశ్చిమ జర్మనీ, తదితర కాలకు ముడిఇనుము ఎగుమతి చేసే విషయమై గోవాలో వెనుకటి పోర్చుగీసు అధికారులతో కుదుర్చుకొన్న ఒప్పందాల నన్నిటినీ గౌరవిస్తామని భారత ప్రభుత్వం నిశ్చయించిందని వాణిజ్య, పరిశ్రమల మంత్రి శ్రీ కె వి రెడ్డి నేడిక్కడ ప్రకటించారు

గోవా బయట పడ్డి, అక్కడి పారిశ్రామికీకరణకు గల అవకాశాలను గూర్చి పరిశీలించిన నిపుణుల బృందం ప్రభుత్వానికి ఒక నివేదిక సమర్పించిందని, దానిని ప్రభుత్వం పరిశీలించిందని తెలిపారు

ఫ్రెంచి ఫాసిస్టులను అణచివేయాలని ప్రజలకు దేశీయ వ్యవహారాలమంత్రి హెచ్చరిక

పారిస్, మార్చి 10

"ఆల్జీరియాలో శాంతి కుదరకుండా చేయడానికి సాయుధ ఫ్రెంచి ఫాసిస్టు సంస్థ (ఓ ఏ యస్.) ఎటువంటి ఘాతుకానికయినా ఒడిగట్ట ప్రయత్నించవచ్చు"ని, ఫ్రెంచి దేశీయ వ్యవహారాల మంత్రి రోగర్ గ్రే, నేడిక్కడ రేడియో ప్రసంగంలో ఫ్రెంచి ప్రజలను హెచ్చరించారు.

"ఈ గడ్డపై సంస్థ కృషి చేస్తున్నది ఒక ఆదర్శంతో సం ఏమీ కాదనీ, బాంబు పేలుడు పద్ధతులతో ప్రభుత్వాధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నదనీ" ఆయన అన్నారు

నేడు జరిగిన సెంబాంబు ఘాతుకం ఉద్రేకతతో కూడిన నిరసనను ఫ్రెంచి ప్రజలకు ఏలాంటి భ్రమలూ ఉండబోవన్నారు. వీరిని పూర్తిగా అణచివేయాలన్నారు

ఆయన ఇంకా ఇలా అన్నారు:

"రక్షణ దళంలో తమకేళ ఉన్నంతకాలం ఈ సంస్థవారు ప్రదర్శించిన ఉన్మాదంతో ఇటువంటి పిరికి పనులను ప్రజలందరూ ఆగ్రహావేశంతో అసహ్యించుకుంటూనే వుంటారనేది స్పష్టమయింది

"తమ ఫాసిస్టులూ, వెనుక బాటిపిల్లను మూలలో పొత్తుకలిసి ప్రతిష్ఠపాలయిన నీచులూ, తమదమ్మ ప్రయత్నాలకు ఆల్జీరియా సమస్య కొంత పాకుగా ఉపయోగిస్తున్నారు. ఇటువంటివారిపట్ల ఏమాత్రం దాక్షిణ్యం చూపినా, అది వారిలో కొంతవరకు ధైర్యం కలిగించడమే కాగలదు. అది ఎంతమాత్రమూ క్షంతవ్యం కాజాలదు.

"పదిహేను సంవత్సరాలుగా ఫ్రాన్సు బానిసత్వాని కన్నదూ తల ఒగ్గలేదు గనింలోలాగానే తమవాడు పూడా ఫ్రెంచి ప్రజల తమ స్వాతంత్ర్య హక్కులను కాపాడుకుని తీసుకొస్తారు.

"ప్రజలు ధైర్యంతోనూ, గంభీరంగానూ వ్యవహరిస్తే ఈ క్లిష్టపరిస్థితి జయప్రదంగా అధిగమించగలం" అని ఆయన అన్నారు.

ఆల్జీరియా - ఫ్రెంచి శాంతి సంభాషణలు

ఎవియాన్, మార్చి 10

ఆల్జీరియా - ఫ్రెంచి ప్రతినిధుల మధ్య ఏడవసారి సంభాషణలు నేడు జరిగాయి ఆల్జీరియా స్వతంత్ర ప్రభుత్వానికి అధికారాలను హస్తగతం చేసే పరిణామ దశలో స్థానికాధికారుల విషయం, అధికారాలు గురించిన సమస్యపై నేడు చర్చలు జరిగాయి.

ఈ తాత్కాలికాధికారం మార్చిడి సమస్య చాలా కీలకమైన సమస్యగా ఫ్రెంచి వర్గాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది

ఆల్జీరియా పత్రిక కథనం

ఆల్జీరియా పత్రిక మాజాహిద్ నేడు ప్రకటించిన వార్తప్రకారం ఆల్జీరియా తాత్కాలిక పాలక వర్గంలో 9 మంది ఆల్జీరియన్లు, ముగ్గురు ఫ్రెంచివారు ఉండాలని అంటున్నారు.

ఆయ మాపాలపాటు ఈ పాలక వర్గం ఒక ఫ్రెంచి హైకమీషనర్ సహాయంతో అధికారంలో ఉంటుందనీ, ఆ తరువాత స్వయం నిర్ణయాధికారంపై వోటు తీసుకోగలరని తెలుస్తుంది.

కృష్ణమీనన్ ప్రతిష్ఠ పెరగడం దురదృష్టకరమట

—న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య

న్యూయార్క్, మార్చి 10

భారతదేశ ఎన్నికలను గొప్ప మహాత్కార్యంగానూ, భారతీయుల రాజకీయ స్థిరత్వానికి నిదర్శనంగానూ, 'న్యూయార్క్ టైమ్స్' వర్ణించింది

"భారతదేశంలో - మితవాదులు, అతివాదులు" అన్న శీర్షికతో క్రింద సంపాదకీయ వ్యాఖ్యలలో, భారత ప్రభుత్వ 'సోషలిస్టు తటస్థ విధానాలకు ప్రజల ఆమోదం లభించిందం'టోంది. ఆ పత్రిక ఇంకా ఇలా వ్యాఖ్యానించింది:

కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రాబల్యం తగ్గింది. కాంగ్రెసులో విభేదాలు, బలహీనతలు.

మితవాదులు, అతివాదులమధ్య కొత్త పోటీ యీ ఎన్నికలలో కనబడ్డది. కాంగ్రెసులోనే అతివాదుల జట్టులు కొన్ని వున్నాయి. దీనికి కృష్ణమీనన్ విజయమే ఒక ఉదాహరణ

పెద్ద మెజారిటీతో కృష్ణమీనన్ విజయంపొందడం అతని రాజకీయ ప్రతిష్ఠను పెంపొందించుతుంది నెహ్రూ ఆధిపత్యం తగ్గిన తరువాత కాంగ్రెసు నాయకత్వస్థానాన్ని అధిష్ఠించగల వారిలో "దురదృష్టవశాత్తు" శ్రీ కృష్ణమీనన్ ఒక గొప్ప శక్తిగా గణనలోకి తీసుకొనవలసి వస్తుంద'ని ఆ పత్రిక అన్నది.

శ్రీ నెహ్రూ, ఆయనఅనుయాయుల ప్రాబల్యం కొనసాగడంవలన భారతదేశ అంతరంగికి, వైదేశిక విధానాలలో పెద్ద మార్పులేవీ వుండబోవేది స్పష్టమవుతున్నది. అమెరికా - భారతదేశ సంబంధాలు ఇంతకు పూర్వంలాగానే వుండగలవు. ఈ దశలో శ్రీ మతి కాన్నెడీ పర్యటన వలన అమెరికాకు భారతదేశం యెడలగల ఆప్తి వ్యక్తమవుతుంది.

కాంతిభద్రతల రక్షణకు నెవిన్ ప్రభుత్వ చర్యలు

రంగూన్, మార్చి 10

జనరల్ నెవిన్ 1958-60లో అధికారం హస్తగతం చేసుకున్నప్పుడు నెలకొల్పిన రక్షణ సమితులను ఇప్పుడు పునరుద్ధరించడానికి నిర్ణయించారు ఈ రక్షణ సమితులదేశంలో శాంతిభద్రతలను నిర్వహించుతాయట. సైన్యం, పోలీసు, పౌరఉద్యోగులు ఈ సమితులు ఆధ్వర్యాన సంయుక్తంగా ఈ బాధ్యతలను నిర్వహించుతాయి.

కీన్యా పౌరఉద్యోగుల సమస్య

గవర్నరు ప్రకటనపై కార్మిక నాయకుల ఖండన

నైరోబీ, మార్చి 10

కీన్యా రాష్ట్ర లిక్విడేటర్ ఎగ్రికల్చరల్ గ్రిఫెల్‌కోక్స్, పౌరఉద్యోగాలను ఆఫ్రికావారి పరం చేయవలసిందేనని అన్నందుకు బ్రిటిష్ లేబరు యూనియన్ పుణుడు డబ్ల్యు లాజర్ నిన్న యిక్కడ ప్రతిభా సమావేశంలో మాట్లాడుతూ తీవ్రంగా ఖండించారు

లాజార్ టాంగనీకా, ఉగాండా, జాంజిబార్, కీన్యాలలో పర్యటించి కార్మిక వివాద పరిష్కారాలలో పాల్గొన్నాడు

గవర్నరు గ్రిఫెల్‌కోక్స్ పౌరఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతూ, "ఎల్లకాలం లేవంతే మాత్రానే విద్యావంతులు, సుశిక్షితులయిన పనివారిని దేశము విడులుకోరాదని అన్నాడు కనుక యిటువంటి "అసమానము, అసంతృప్తము, అవాస్తవము" అని కార్మిక నాయకులు ప్రకటినూ ఇనికీ వ్యాకులగాని, బ్రిటన్‌కు గాని తుంచిన కాదన్నారు

పౌరఉద్యోగుల సంఘ ప్రతినిధులు నిన్న జరిగిన సభలో గవర్నరు ఉపన్యాసాన్ని తీవ్రంగా ఖండించారు

గాలిపటాలను ఎగరవేసినందుకు 37 గురు అరెస్టు

పాకిస్తాన్‌లో

కరాచీ, మార్చి 11

గాలిపటాలు ఎగురవేస్తున్నారని, అమ్ముతున్నారని ఆరోపించి నిన్న రాత్రి పోలీసులు 37 మందిని పోలీసులు పట్టుకున్నారు. గాలిపటాలను పట్టణంలో ఎగురవేయటాన్ని ప్రభుత్వం నిషేధించింది ఆరోపణపై వారి నందరిని తరువాత జామీనుమీద వదలిపెట్టారు

పోలీసులు, 7,497 గాలిపటాలను స్వాధీనపరచుకొన్నారు. ఎగురవేస్తుండగా చూచిన 64 గురు బాలుర తల్లి తండ్రులకు హెచ్చరికలు చేశారు.

1963-64లో కేరళలో జరుగబోయే స్వామి వివేకానంద జన్మదినోత్సవాల సందర్భంలో, వివేకానందుని రచనలను మళయాళీ భాషలో ప్రచురించేందుకు కేంద్రంలోని, వివేకానంద ఇన్‌స్టిట్యూట్ వారు ప్రయత్నిస్తున్నారు

మద్రాసులో మెట్రిక్ కొలతల అమలు

మద్రాసు, మార్చి 10

మద్రాసు, చెంగల్పట్టు, ఉత్తర ఆర్కాట్, దక్షిణఆర్కాట్ జిల్లాలలో ఈ సంవత్సరం ఏప్రిల్ 1 వ తేదీ నుండి మెట్రిక్ కొలతల వాడకం నిర్బంధంగా అమలులోకి వస్తుందని తూనికల, కొలతల కంట్రోలర్ శ్రీ ఎస్ మోని తెలియజేశారు

ఈ జిల్లాలలో మెట్రిక్ తూనికల వాడకం 1960 అక్టోబరు 1 నుండి అమలులోకి వచ్చింది. వచ్చే ఏప్రిల్ నుండి తిక్కిన జిల్లాలలో అమలు జరుగుతుంది.

ప్రకటన

నా క్లయింటు అయిన ప్రస్తుతం గుంటూరు తాలూకా తుళ్ళూరు గ్రామ కాపుస్థురాలు, ఆయూరి అంకయ్యగారి భార్య సీతారామమ్మ తిరపున తెలియజేయునది ఏమనగా.

అమె భర్తగారైన ఆయూరి అంకయ్యగారు లోగాది 15-12-60 తేదీన తన కుటుంబానికి సంబంధించిన యేర్పాటు చేసియున్నారు. అందుకు భిన్నముగా ఆయనయొక్క ఆస్తిని, ఆయుష్కరత్వము, స్థిరాస్తులను, మతి స్థిమితము లేని తనమును అవకాశము చూచుకొని కొంతమంది బంధువులు, స్నేహితులు దుర్బోధలు, ఒత్తిడికి లోనై కొన్ని కాగితములమీద సంతకములు పెట్టగా కాలు చేయించుకుంటూ కొన్ని కాగితములు సృష్టించుచున్నట్టుల తెలియుచున్నది. అట్టి కాగితములు చెల్లకపోవుటయే గాక, పాక్షియింటు గారిని గాని, వారి భర్తగారిని, వారి ఆస్తిని గాని యెంత మాత్రం బద్ధపరచజాలవని యెల్లరకు యింగువల్ల తెలియజేయడ మైనది

జి వారాయణరావు, అడ్వొకేట్, గుంటూరు 10-3-63.

డాక్టర్ వృత్తి చేయండి!

ఇంటిలో విరామంగా కూర్చొని వుండేవుడు పోస్టల్ ట్యూషన్ ద్వారా హోమియోపతి తదువుకొని, గవర్నమెంటు రిజిస్టర్డు కాలేజీద్వారా డిప్లొమా పొందండి. ప్రాస్పెక్టస్ ఉచితము.

వివరములకు వెంటనే వ్రాయండి

INDIAN HOMOEOPATHIC COLLEGE (A P) JULLUNDUR CITY

"ఏమిటి! నీ చేతికి ఐదు వేళ్ళున్నయ్యే! ఆశ్చర్యం మమా!" హాస్యరాజు రేలంగి రకరకాల పోకడలు.

రాజలక్ష్మి శ్రీదక్షిణ్య వారి

భైరవి కన్నయ్య

టెండరు ప్రకటన

సాలెంపాలెం పంచాయతీ

కృష్ణాజిల్లా, దివితాలూకా సాలెంపాలెం గ్రామ పంచాయతీ తాలూకు లో క్రింది నుదహరింపబడిన పనులు చేయుటకు సీలు టెండర్లు కోరడమైనది సదరు టెండర్లు ది 15-3-63 గురువారం సాయంత్రం గం 3-0 లవరకు స్వీకరింపబడును. మరియు సదరు టెండర్లు గం 4-0 లకు తెరువబడును ప్రతిపనికి ఎసిమేటు విలువలో 5% శాతము ధరావతుగా చెల్లించి టెండరు దరఖాస్తులో రాయడు అతిపరచబడలేదు టెండరు మరియు వలయు వివరములు పంచాయతీ కార్యాలయం పనిచేయు వేళలందు తెలుసుకొనవలెను.

క్ర. సం.	పని పేరు	ఎస్టిమేటు
1.	వేణుగోపాలపురంలో గంగానమ్మ చెరువద్ద పైపులు వేయుట	470
2.	వేణుగోపాలపురంలో కొయిన్ బజారులోని పాత కాలువ యింటి సమీపంలో పైపులు వేయుట.	570
3	సాలెంపాలెంలో సమితిరోడ్డు విశ్వనాథపల్లి చంద్రయ్య యింటి వైపుకు పోవురోడ్డు కలియుచోట పైపులు వేయుట.	500
4.	కారుమంచిపాలెంలో సమితిరోడు అలుగురోడ్డు కలియుచోటు పైపులు వేయుట.	460
5.	నారాయణపాలెం కూలిపల్లి సమీపంలో అంధ్యాల కుప్పయ్య యింటివద్ద పైపులు వేయుట.	480
6.	సాలెంపాలెం కూలిపల్లి సమీపంలో లెట్రిను కట్టుటకు	1200
7	నారాయణపాలెం కూలిపల్లి సమీపంలో లెట్రిను కట్టుటకు	1200
8	సాలెంపాలెంలో మెయిన్ బజారులోని ధర్మచెట్టు వద్దనుంచి కూలిపల్లి చివరవరకు మట్టిరోడ్డు మెరక చేయుటకు	1170
9.	సాలెంపాలెం శ్రీ కొక్కిలిగడ్డ జగన్నాథరావుగారి యింటివద్దనుంచి శ్రీ కొంగ శ్రీరామమూర్తిగారి యింటి వరకు మట్టిరోడు మెరక చేయుటకు	810
10	సాలెంపాలెంలో శ్రీ బ్రహ్మానందంగారి యింటివద్ద నుంచి సమితి రోడ్డువరకు మట్టిరోడు మెరక చేయుటకు	180
11.	నారుమంచిపాలెం శ్రీ మేడు సుబ్బారావుగారి యింటి వద్దనుంచి శ్రీ ఎ పుల్లయ్యగారి యింటివరకు మట్టి రోడ్డు మెరక చేయుటకు	400
12.	వేణుగోపాలపురంలో శ్రీ బ్రహ్మశాస్త్రులుగారి యింటి అద్దనుంచి గంగానమ్మ చెట్టువరకు మట్టిరోడ్డు మెరక చేయుటకు.	450

బి హెచ్ మసాన్‌రావు,

ప్రెసిడెంటు, సాలెంపాలెం పంచాయతీ.

నోటిఫికేషన్

క్రింద తెలియపర్చబడిన డైరెక్టు రిక్రూట్ ద్వారా యిచ్చే ఉద్యోగాలకు తగిన క్వాలిఫికేషన్లు కల్గియున్న అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

		జీతం
I	ఆంధ్ర ఇంజనీరింగ్ సబార్డినేట్ సర్వీసు	
	1. డ్రాఫ్ట్స్‌మన్ III గ్రేడ్ (స్కేలు 110-4-130-5-150-7½-180)	17
	2. టిపర్‌పర్స్ (స్కేలు రు 110-4-130-5-150-7½-180) (అభ్యర్థులు యల్ సి ఇ, యల్ ఇ ఇ యల్ ఎ ఇ, లేక యల్ యమ్ ఇ విద్యార్హతలు కలిగినవో III గ్రేడులకు 145 లు ప్రారంభం)	4
	3 క్లీనర్స్ (స్కేలు రు 80-4-100-5-135)	17
	4. బ్లూప్రింటు అపరేటర్లు (స్కేలు రు 65-1-80-2-70)	8
II	ఆంధ్రప్రదేశ్ జనరల్ సబార్డినేట్ సర్వీసెస్	
	1. అటెండరు (స్కేలు రు. 60-2-80)	5

పైనుకటిచిన తరగతులకు, షెడ్యూల్డు కులములకు, షెడ్యూల్డు తెగలకు లేక కొండతెగలకు చెందిన అభ్యర్థులయినచో వయస్సు 30 సంవత్సరాలలోపై వుండవలయును ఇతరులైనచో 25 సంవత్సరాలలోపు వుండవలయును

అభ్యర్థులు క్రెజరీలోగాని, ప్రైవేట్ బ్యాంకులోగాని పనిచేయుచుండి తలాన దరఖాస్తుతోపాటు జతపరచి పంపవలయును ప్రతి ఉద్యోగానికి వేరు వేరు అప్లికేషనులు వుండాలి.

తలాన జతపరచబడిన దరఖాస్తు ఈ ఆఫీసుకు 14-5-63 సాయం 5 గం. లోపు చేరవలయును. ఆ తారీఖు తర్వాత వేరు దరఖాస్తులు తోసివేయబడును

పైన తెల్పబడిన ఉద్యోగాలకు క్రింది విధముగా ఫీజు నిర్ణయించబడింది

I III గ్రేడ్ డ్రాఫ్ట్స్‌మన్, టిపర్‌పర్స్ మరియు క్లీనర్.	రూ. 10/- ప్రతిదానికి (పది రూపాయలు మాత్రం)
2 అటెండర్లు మరియు బ్లూ ప్రింట్ అపరేటర్లు	రూ 5/- ప్రతిదానికి (అయిదు రూపాయలు మాత్రం)

క్రింద తెలియపర్చబడిన విధంగా ఫీజు ఆ శాఖా క్రింద జమకట్టవలయును.

"To the Credit of Superintending Engineer, Nagarjuna-Sagar Canals Circle" Under 80 A. Capital Outlay, II Establishment Charges.

Note క్వాలిఫికేషన్లకు కావలసిన వివరములు మరి యితర వివరములు కావలసినవారు పూర్తి వివరములకోసమున్న ఆంధ్రప్రదేశ్ గెజెట్ చూచుకోవచ్చును.

(సం) యన్ వి చలపతిరావు,

సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్స్ సర్కిల్, హిల్‌కాలనీ, విజయవుర నార్తు, నల్గొండజిల్లా.

షెడ్యూల్డ్ కులాల్లో మరీ నిరుపేదలకు ముందు సౌకర్యం

రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 9

ఇకమీదట షెడ్యూల్డ్ తెగలు, కులాలు, తదితర వెనుకబడ్డ తరగతుల వారికి ఉద్దేశించబడ్డ సంక్షేమపథకాల క్రింద వెనుకబడ్డ తరగతులలో మరీ నిరుపేదలైన వారికి ప్రాధ్యమైనంత ఎక్కువ లాభం కలిగేటట్లు రాష్ట్ర ప్రభుత్వాలు చూడాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలను ఆదేశించింది.

ఈ విషయమై కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్ర ప్రభుత్వాల కొక లేఖ వ్రాసిందని నేడిక్కడ అధికార ప్రకటన వెలువడింది వివిధపథకాలను రియాలు చేస్తున్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వాలు పై సూత్రాన్ని దృష్టిలో వుంచుకోవాలని కోరింది.

షెడ్యూల్డుకులాల గృహనిర్మాణపథకంలో ముందు ప్రాముఖ్యతి, పారిశుద్ధ్య కార్మికులకు, భూములంలేని వ్యవసాయ కార్మికులకు యివ్వాలని తదితర క్రింది తరగతిపనుల్లో వున్న షెడ్యూల్డుకులాల వారికి ప్రాధాన్యతనుబట్టి ఇళ్ళస్థలాలు కేటాయించాలని కేంద్రం కోరింది.

వెనుకబడిన తరగతులవారిఅభివృద్ధికి గాను తృతీయ ప్రణాళికలో రు 114 కోట్లు కేటాయించబడ్డాయి.

భూదాన ఉద్యమం పృచించిన సైతిక శక్తులను పంచాయతీ రాజ్య ఉద్యమానికి వినియోగించాలని శ్రీ శంకర్ రావ్ దేవ్ అన్నారు.

కృష్ణమీనన్ ప్రతిష్ఠ పెరగడం దురదృష్టకరమట

—న్యూయార్క్ టైమ్స్ వ్యాఖ్య

న్యూయార్క్, మార్చి 10

భారతదేశ ఎన్నికలను గొప్ప మహాత్కార్యంగానూ, భారతీయుల రాజకీయ స్థిరత్వానికి నిదర్శనంగానూ, 'న్యూయార్క్ టైమ్స్' వర్ణించింది

"భారతదేశంలో - మితవాదులు, అతివాదులు" అన్న శీర్షికతో క్రింద సంపాదకీయ వ్యాఖ్యలలో, భారత ప్రభుత్వ 'సోషలిస్టు తటస్థ విధానాలకు ప్రజల ఆమోదం లభించిం'దన్నది. ఆ పత్రిక ఇంకా ఇలా వ్యాఖ్యానించింది:

కొన్ని ప్రాంతాలలో ముఖ్యంగా రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రాబల్యం తగ్గింది. కాంగ్రెసులో విభేదాలు, బలహీనతలు.

మితవాదులు, అతివాదులమధ్య కొత్త పోటీ యీ ఎన్నికలలో కనబడ్డది. కాంగ్రెసులోనే అతివాదుల జట్టులు కొన్ని వున్నాయి. దీనికి కృష్ణమీనన్ విజయమే ఒక ఉదాహరణ

పెద్ద మెజారిటీతో కృష్ణమీనన్ విజయంపొందడం అతని రాజకీయ ప్రతిష్ఠను పెంపొందించుతుంది నెహ్రూ ఆధిపత్యం తగ్గిన తరువాత కాంగ్రెసు నాయకత్వస్థానాన్ని అధిష్ఠించగల వారిలో "దురదృష్టవశాత్తు" శ్రీ కృష్ణమీనన్ ఒక గొప్ప శక్తిగా గణనలోకి తీసుకొనవలసి వస్తుంద'ని ఆ పత్రిక అన్నది.

శ్రీ నెహ్రూ, ఆయనఅనుయాయుల ప్రాబల్యం కొనసాగడంవలన భారతదేశ అంతరంగికి, వైదేశిక విధానాలలో పెద్ద మార్పులేవీ వుండబోవేది స్పష్టమవుతున్నది. అమెరికా - భారతదేశ సంబంధాలు ఇంతకు పూర్వంలాగానే వుండగలవు. ఈ దశలో శ్రీమతి కాన్నెడీ పర్యటన వలన అమెరికాకు భారతదేశం యెడలగల ఆప్తి వ్యక్తమవుతుంది.

శాంతిభద్రతల రక్షణకు నెవిన్ ప్రభుత్వ చర్యలు

రంగూన్, మార్చి 10

జనరల్ నెవిన్ 1958-60లో అధికారం హస్తగతం చేసుకున్నప్పుడు నెలకొల్పిన రక్షణ సమితులను ఇప్పుడు పునరుద్ధరించడానికి నిర్ణయించారు ఈ రక్షణ సమితులదేశంలో శాంతిభద్రతలను నిర్వహించుతాయట. సైన్యం, పోలీసు, పౌరఉద్యోగులు ఈ సమితుల ఆధ్వర్యాన సంయుక్తంగా ఈ బాధ్యతలను నిర్వహించుతాయి.

మమతతో నిండిన మాతృ ప్రపంచం లోనికి అత్యంత శ్రేష్ఠమైన వాటికే అనుమతి!

కుటుంబ శ్రేయస్సును తల్లివాడేది డాల్డా!

తల్లిదండ్రుల ఇండ్లో అపరంగా ఉండుకునే పిల్లలుండి వారి పక్షిలా పెరిగి పెద్దలుండు పరిణతి అయి ఎదుటివారి అభివృద్ధిగ్రత పరిపాలించు, పర్యవా శ్రేష్ఠమైనవి ఎన్నుకొనవలెనో అత్యంత శ్రద్ధతో పరిపరితం వారు అర్థమయ్యేటంగా చెప్పుకునే కూడుకు తీపి పదార్థం అమోఘమైనది, డాల్డా మహిమ-అనే రెండుగా ఎన్నుకున్న కంపాక్టు!

ఉత్తమ వనస్పతి మాత్రమే తయారైన డాల్డా తక్కువైనవి ఎ